# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | అదివారం 31-03-2024 | సంపుటి: 17 | సంచిక: 21 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### యువతకు ఉద్యోగావకాశాల కోసం
## పటిష్ఠచర్యలు



**కాంగ్రెస్ రోజ్‌గార్ క్రాంతితో పక్కా ప్రణాళిక**
**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే**

న్యూఢిల్లీ,మార్చి30: కాంగ్రెస్ పార్టీ 'రోజ్‌గార్ క్రాంతి మిగతా 2లో..

## మా ఎమ్మెల్యేలను టచ్‌చేస్తే అంతే సంగతులు

**48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది**
**మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై బిజెపి పక్షనేత హెచ్చరిక**



హైదరాబాద్,మార్చి30: బిజెపి ఎమ్మెల్యేలను ముట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కూల్చేస్తామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి మిగతా 2లో..

### అట్టహాసంగా భారతరత్న
# పురస్కారాలు



**పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు**
**నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి**

న్యూఢిల్లీ,మార్చి30: రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని ఆయన

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**-సీఎం రేవంత్ రెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి**

హైదరాబాద్,(ప్రజాజ్యోతి) మార్చి 30: రాష్ట్రంలోని జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కార్యదర్శులు ఎస్ కే సలీమ,



బి.జగదీశ్వర్, ఈ. చంద్రశేఖర్ తదితరులు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో మిగతా 12లో..

### మీ పాలనలో బిసిలకు
## ఒరగబెట్టిందేమిటీ

**పదవులన్నీ మీచేతుల్లోనే పెట్టుకున్నారుగా!**
**బిసి సంక్షేమంపై చర్చకు సిద్ధమా?**
**కేటీఆర్‌కు పొన్నం ప్రభాకర్ సవాల్**

హైదరాబాద్,మార్చి30: భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు మిగతా 12లో..



## ఎండిన పంటల పరిశీలనకు కేసీఆర్

**నేడు జనగామ, భువనగిరి జిల్లాల్లో పర్యటన**
**పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి**
**ఉమ్మడి నల్గొండ జిల్లాలో నేడు కెసికేసీఆర్‌ఆర్ పర్యటన**
**భారీగా ఏర్పాట్లు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు**

హైదరాబాద్,మార్చి30: సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరి పోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా మిగతా 12లో..

# హస్తం పార్టీలోకి క్యూ..

## గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు

**కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి**
**మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్**
**గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే**



**గులాబీ బాస్ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు పార్టీని వీడతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇలా లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మేయర్ జి.విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ సమక్షంలో మాఎ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.**

హైదరాబాద్,మార్చి30: రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, భారాస స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కూడా హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వీరు పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోరుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హస్తం కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.. దీపాదాస్ మున్షి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ జాయిన్ అయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె కేశవరావు కూడా రోజు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. కడియం కూతరు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేయలేనని తప్పుకున్న సంగతి తెలసిందే. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది మిగతా 12లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

**ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ**
**ఇద్దరిని సస్పెండ్ చేసిన డిజిపి**

హైదరాబాద్,మార్చి30: ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 12లో..



### డిమాండ్‌కు సరిపడేంత
# విద్యుత్తు

**అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా**
**మంచినీటి సరఫరాకు గ్రామాల వారీగా యాక్షన్‌ప్లాన్**
**వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు**
**విద్యుత్, నీటి సరఫరాలపై నిరంతర నిఘా**
**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మార్చి30: రాష్ట్రంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో సరిపడా నీరుందని, నిరంతర నీటి సరఫరాపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్, మే,జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు ఉపయోగించాలని ఆదేశించారు. నీటి వృథాపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు.

తెలంగాణలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకూ మిగతా 12లో..

## పిల్లలను చంపి ఆత్మహత్యచేసుకున్న వ్యాపారి

**కేసులో కీలక నిందితుడు విజయనగరంలో అరెస్ట్**
**ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్,మార్చి30: కుమారుల్ని చంపి, ఆత్మహత్య చేసుకున్న తండ్రి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో వ్యాపారి రవి మృతి కేసులో ప్రధాన నిందితుడ్ని మోకిల పోలీసులు విజయనగరంలో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నగర శివారు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలలో కమిషన్ కోసం వ్యక్తులను చేర్చి, చివరికి మోసపోయానని గ్రహించి రవి ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యాపారి రవి, అతడి కుమారుల మృతి కేసులో ప్రధాన నిందితుడు, జీఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతిరావును పోలీసులు అరెస్ట్ చేశారు. జీఎస్ఎస్ ఫౌండేషన్ నుంచి మిగతా 12లో..

## కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ
# కన్నుమూత

**గుండెపోటుతో అర్ధరాత్రి మరణం**
**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోలీవుడ్**

చెన్నై,మార్చి30: కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ (48) కన్నుమూశాడు. శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆయన మరణించారని కుటుంబ సభ్యులు ప్రకటించారు. అర్ధరాత్రి ఒక్కసారిగా తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో తీవ్ర అస్వస్థతకు గురైన డేనియల్ బాలాజీని వెంటనే చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కానీ మార్గమధ్యమంలోనే డేనియల్ బాలాజీ మరణించినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. ఆయన ఇప్పటికీ వివాహం చేసుకోలేదు. డేనియల్ బాలాజీ ఎక్కువగా విలన్ రోల్స్‌లోనే నటించాడు. సౌత్ ఇండియాలోని అన్ని భాషల్లో సుమారు 50కి పైగా చిత్రాల్లో కనిపించిన డేనియల్.. తెలుగులో సాంబ, మిగతా 2లో..

## గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలే

**భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు**
**అక్రమాల నేతలకు శిక్షలు తప్పవన్న షబ్బీర్ అలీ**

కామారెడ్డి,మార్చి30: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాం, భూ కబ్జా, మని ల్యాండరింగ్ స్కాంలకి పాల్పడిందని.. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వానికి బుద్ధిచెప్పారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీఅన్నారు. వారు చేసిన అన్యాయాలు, అక్రమాలు బయటకు వస్తున్నాయని అన్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో భార్యాభర్తల సంభాషణలు కూడా విన్న దుర్మార్గులు అని మండిపడ్డారు. శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కామారెడ్డి మున్సిపాలిటీలో ఉన్న అవినీతి నేటితో అంతమైందని చెప్పారు. కామారెడ్డిలో అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని గద్దె మిగతా 12లో..



# సంపాదకీయం

## ఎంపికైతే ఏం చేస్తారో నిలదీయాలి !

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ..ఎన్నికయ్యే పార్లమెంట్ సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే ప్రకటించాలి. తమ హామీలను ప్రజల ముందుంచాలి. సమస్యలను పార్లమెంటులో ఎలా చర్చిస్తారో చెప్పాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకక ఎంపికి కూడా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడు సార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. కొత్తగా 400 సీట్లు అన్న లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగుతున్న బిజెపి ఇందుకు తగిన హామీని ఇస్తుందా అన్నది చూడాలి. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరలు దాడి చేస్తున్నాయి. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటు న్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగు తున్నా.. కందులకు మాత్రం ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. రాజ్యాంగం మేరకు అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇకపోతే ఎన్నికల ముందు గ్యాస్, పెట్రో ధరలను తగ్గించడం, తరవాత పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిథ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్దికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. ఇది గమనించని పాలకులు తాము అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళన లు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ఎన్నికల ముందే ప్రజలు పార్లమెంట్ చర్చలపై నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. పాలకులంటే దేవలోకం నుంచి దిగివచ్చినట్లుగా చూసే రోజులు పోవాలి. ప్రజాస్వామ్యంలో కూడా రాచరిక పోకడలను అనుసరిస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు. అందువల్ల తాయిలాలకు లొంగకుండా సమస్యలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలి.

## ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయం

### అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తా

### శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో చంద్రబాబు

శ్రీకాళహస్తి,మార్చి30 : ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా.. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌ది అని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాగళం సభలు జనంతో కళకళలాడు తుంటే.. సిద్ధం సభలు వెలవెలబోతున్నాయి. జగన్ ఓ విధ్వంసకారుడు, అహంకారి, అవినీతిపరుడు.



రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశాం. తిరుపతి, చెన్నైలో విమానాశ్రయాలు ఉన్నాయి. నెల్లూరులో కూడా ఓ విమానాశ్రయం నిర్మించాలని భావించా. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశాం. మనం పరిశ్రమలు తెస్తే వైకాపా నేతలు వాటి నుంచి వసూళ్లు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాం. స్మగ్లర్లకు వైకాపా టికెట్లు ఇచ్చింది. తెదేపా హయాంలో కోతలు లేని కరెంట్ ఇచ్చాం. ఎస్సీ ఎమ్మెల్యేలందరినీ మార్చడం జగన్ మార్క్. తన సామాజిక వర్గానికే డబుల్ ప్రమోషన్ ఇవ్వడం ఆయన మార్క్. ఐదేళ్లుగా గాడితప్పిన పాలనను మేం వచ్చాక సరిచేస్తాం. రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. అభివృద్ధి అంటే పేదవాడి ఆదాయం పెరగాలి. మద్య నిషేధం అన్నారు.. దానిపైనే రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. మా హయాంలో సంక్షేమానికి 19.5శాతం ఖర్చు చేశాం. వైకాపా హయాంలో సంక్షేమానికి 13.5 శాతం ఖర్చు చేశారని విమర్శించారు.

### కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ

## కన్నుమూత

ఘర్షణ,చిరుత,టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికి దగ్గరయ్యాడు. కమల్ హాసన్ విడుదల కాని సినిమా 'మరుదనాయగం' సెట్స్‌లో యూనిట్ ప్రొడక్షన్ మేనేజర్‌గా బాలాజీ తన సినీ జీవితాన్ని ప్రారంభించాడు. బాలాజీ మొదటి పాత్ర టెలివిజన్ ధారావాహిక 'చితి' , అక్కడ అతను 'డేనియల్' అనే పాత్రను పోషించాడు. 'పిన్ని' పేరుతో తెలుగులో డబ్ అయిన ఈ సీరియల్ ఇక్కడ కూడా పాపులర్‌గా అయ్యింది. ఈ సీరియల్ హిట్ అయిన తర్వాత, అతని రెండవ ధారావాహిక 'అలైగల్'లో , దర్శకుడు సుందర్ ఐ. విజయన్, 'చితి'లో తన పాత్రను తానే పోషించాడని భావించి అతనికి 'డేనియల్ బాలాజీ' అని పేరు పెట్టారు. డేనియల్ బాలాజీకి తెలుగు మూలాలు ఉన్నాయి. ఆయన తండ్రి చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి.. కాగా తల్లి తమిళ్ కుటుంబానికి చెందిన వారు. డైరెక్టర్ కావాలని ఫిలిం మేకింగ్ కోర్సు నేర్చుకున్న డేనియల్ బాలాజీ చివరకు నటుడిగా స్థిరపడ్డాడు. కోలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ అయిన గౌతమ్‌మీనన్‌తో డేనియల్ బాలాజీకి మంచి స్నేహం ఉంది. గద్దలకొండ గణేష్ సినిమాలో సెకండ్ హీరోగా నటించిన అథర్వ మురళితో బంధుత్వం ఉంది. డేనియల్ అమ్మగారి నుంచి అథర్వతో బంధుత్వం ఉంది.ఇకపోతే కుడి చేత్తో చేసిన సాయం ఎడమ చేతికి తెలియకూడదంటారు. కానీ చాలామంది పబ్లిసిటీ చేసుకోవడానికి ఇష్టపడతారు. కొందరు మాత్రమే గుప్తదానాలు చేస్తుంటారు. అలాంటివారిలో నటుడు డేనియల్ ఒకరు. ఆపదలో ఉన్నామంటూ ఎవరైనా చేయి చాచి అడిగితే చాలు క్షణం ఆలోచించకుండా సాయం చేసేవారు. తను కూడబెట్టిన డబ్బునంతా ఓ గుడి కట్టేందుకు ఉపయోగించారు. తనకంటూ పెద్దగా ఆస్తులు వెనకేసుకోలేదు. సినిమాల్లో విలన్‌గా నటించినా నిజ జీవితంలో మాత్రం హీరోగా బతికారు. ఇంకా ఎంతో జీవితం చూడాల్సిన వ్యక్తి శుక్రవారం గుండెపోటుతో కన్నుమూశారు. అతడి మరణం తమిళ చిత్రపరిశ్రమను కుదిపేసింది. నటుడి కెరీర్ విషయానికి వస్తే.. చిట్టి అనే సీరియల్‌తో తన నటప్రస్థానం మొదలైంది. తమిళ, మలయాళ, తెలుగు భాషల్లో అనేక చిత్రాల్లో నటించారు. స్క్రీన్‌పై విలనిజం పండించే ఈయనకు మనసులో ఎప్పుడూ ఓ కోరిక మెదులుతూ ఉండేది. తనకు డైరెక్షన్ అంటే ఇష్టం. ఆ కోరికతోనే ఇండస్ట్రీకి వచ్చాడని అంటుంటారు. 2014లో తమిళంలో ఓ సినిమా తీసేందుకు సిద్ధమయ్యారు. విషయాన్నే ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. 'స్క్రిప్ట్ రెడీ అయింది. దీన్ని డైరెక్ట్ చేయడంతోపాటు ఓ ముఖ్య పాత్రలో నేను నటించాలనుకుంటున్నాను. వీలు కుదిరితే తమిళంతోపాటు కన్నడ భాషలోనూ ఒకేసారి రూపొందించాలని చూస్తున్నాను. ఈ మూవీకి నా స్నేహితుడు ఎమ్ఆర్ గణేశ్ నిర్మాతగా వ్యవహరించనున్నాడు' అని చెప్పారు. ఎందుకోగానీ తర్వాత అది కార్యరూపం దాల్చలేదు. డైరెక్టర్ అవ్వాలన్న కోరిక తీరకుండానే ఆయన ప్రాణాలు విడిచారు. డేనియల్.. సాంబ, ఘర్షణ,చిరుత, టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికీ దగ్గరయ్యాడు.

## దిగ్విజయంగా మేమంతా సిద్దం యాత్ర

### నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన

### ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్

### పెన్షన్లు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి

కర్నూలు,మార్చి30 : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. నాలుగో రోజు యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి, రాతన గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అలాగే లబ్ధిదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఫింఛన్ కోసం రెండు మూడు రోజులు బయట ఉండేవాళ్లం. గతంలో మా వికలాంగుల్లోనే వైకల్యానికి పర్సెంటేజ్ ప్రకారం తేడా చూపించేవాళ్లు. జగనన్న వచ్చాక ఆ తేడా లేకుండా మూడువేల పెన్షన్ ఇస్తున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపు ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 4సం.ల 10 నెలలు పెన్షన్ – రూ.1000. మీ బిడ్డ హయాంలో పెన్షన్ రూ.2 వేల నుండి రూ.3వేలకు పెంచుకుంటూ వెళ్లాం. దేశం మొత్తంలోనే మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఇంకొక్కటి లేదు. మన రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నది సంవత్సరానికి 24,000 కోట్ల రూపాయిలు. మన తర్వాత మిగతా రాష్ట్రాలు అంటూ జగన్ వివరించారు. రెండో స్థానంలో తెలంగాణా 12వేల కోట్లు, మూడు, నాలుగు స్థానాల్లో 8వేల కోట్లు, 6 వేల కోట్లు, 4వేల కోట్లు, పెన్షన్ చూస్తే రూ.500, పక్కన ఒడిస్సాలో, ఉత్తర ప్రదేశ్ లో కూడా కేవలం రూ.500. ఒక్క మన ప్రభుత్వంలోనే అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మల మీద ప్రేమ, అభిమానం చూపిస్తూ 66లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 33 లక్షలు మాత్రమే. మనం ఇస్తున్న 66 లక్షల పెన్షన్లలో 45 లక్షలు నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలే. ఇది గుర్తించమని కోరుతున్నాను అని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఓ వికాలాంగుడు మాట్లాడుతూ..మీ ఓదార్పు యాత్ర మొదలు నేటి మేమంతా సిద్ధం యాత్ర వరకూ 100 కార్యక్రమాల్లో నే పాల్గొన్నాను అన్నా. పోలీసులు అడ్డుపడ్డా సరే ఆగలేదు. నాకు కళ్లు లేవు అయినా నీ కళ్లతోనే నేను చూస్తున్నాను అని భావిస్తున్నాను. ఒక్కసారి నిన్ను తాకాలని ఆశపడుతున్నాను. ఇక మా నియోజకవర్గం శింగనమలకు ఓ టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పెట్టారని చంద్రబాబు అంటున్నాడు. టిప్పర్ వచ్చి గుద్దితే సైకిల్ ఉంటుందా? అని అడుగుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న టిప్పర్ డ్రైవర్‌కి చంద్రబాబు భయపడుతున్నాడు అంటే మా వీరాంజనేయులు గెలుపు ఖాయం అయినట్టే అని చెబుతున్నా. నాకు కనిపించదు. కానీ బాబుకు కనిపిస్తుంది కదా.,.. చంద్రబాబూ...నువు చూడు.... రేపు శింగనమలలో జూన్ 4వ తారీకున గెలిచి, జెండా ఎగరేసి, జగనన్నకు నేనే స్వయంగా స్వాగతం పలుకుతాను అన్నాడు. అన్నా నేను ట్రాన్స్ కోలో పనిచేసేవాడిని. ఒక ప్రమాదంలో పైనుంచి పడి నడుం విరిగింది. డ్రోన్ సభలో నన్ను పిలిచి మీరు ఐదు లక్షలు సహాయం అందించారు. మా నాన్నకు 3వేలు పెన్షన్ అందిస్తున్నారు. మీ మేలు మరిచిపోలేను. మిమ్మల్ని చూసేందుకే నా కుటుంబం అంతా ఇక్కడకు ఉదయం 6 గంటలకే వచ్చి ఎదురు చూస్తున్నా అని మరొకరు అన్నారు. రెండేళ్ల క్రితం మా నాన్నగారికి రెండు కిడ్నీల్ ఫెయిల్ అయ్యాయి. దయాలసిస్ చేయాలని చెప్పారు. నంద్యాల, కర్నూల్ లో పెద్ద హాస్పటల్ అనడంతో గౌరీగోపాల్ హాస్పటల్ లో దయాలసిస్ చేయించుకోమన్నారు. ఆ ఆసుపత్రి పేరు ఎందుకు చెబుతున్నామంటే ఎంతో డబ్బు ఉంటేనో,

బాగా పెద్దవాళ్లు అయితేనో మాత్రమే అక్కడ వైద్యం చేయించుకోగలరు అంటారు. అలాంటి ఆసుపత్రిలో మా నాన్నకు దయాలసిస్ జరిగింది. అది ఆరోగ్యశ్రీ వల్లే సాధ్యం అయ్యింది. దాని తర్వాత మా నాన్నకు కిడ్నీ మార్పిడి చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా చేయించుకోగలిగాం. ఆరోగ్య శ్రీ తరఫున అధికారులు మాకు వెన్నంటి ఉండి ఎంతో సాయం చేసారు. మీరు మా ఇంటి పెద్దగా



మాకు అన్నీ చేసారు. అందుకే మిమ్మలన్నే మా పెద్దన్నగా భావిస్తున్నాను అని జనార్ధన్ రెడ్డి అనే వ్యక్తి అన్నాడు. జగనన్నా మేము రైతులం. నీవు ఇస్తున్న రైతు భరోసా డబ్బును విత్తనాలకు, ఎరువులకు ఉపయోగించుకుంటున్నాం. ఇంటిపట్టా ద్వారా సొంత ఇంటి కల నెరవేరింది. మా పిల్లల చదువుల కోసం అమ్మఒడి ఇస్తున్నారు. ప్రజల గుండెల్లో నమ్మకం, ధైర్యం మీరు. ఆ నమ్మకం, ధైర్యాన్ని మేము ఎప్పటికీ కోల్పోము. మిమ్మల్ని గెలిపించుకోవాడానికి మేమంతా సిద్ధం అన్నా అంటూ ఓ మహిళారైతు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ అందుకున్న సాయం గురించి వివరించారు. జగన్ చేస్తున్న మేలును మరవలేమని అన్నారు. ఇకపోతే ప్రతి మండలానికీ రెండు జూనియర్ కాలేజీలు పెట్టబోతున్నామని, అందులో ఒకటి ప్రత్యేకంగా ఆడపిల్లలకోసమే పెడుతున్నామని సిఎం జగన్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న రెండు హైస్కూల్ ను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు తెలియజేసారు. ఇదంతా నాడు నేడు ద్వారా దశలవారీగా జరుగుతుందని మీ పిల్లలను ఇంటర్ వరకూ మీ మండలంలోనే చదివించుకోవచ్చని సిఎం జగన్ భరోసా ఇచ్చారు.

## మా ఎమ్మెల్యేలను టచ్‌చేస్తే అంతే సంగతులు

గట్టి కౌంటర్ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలపై మహేశ్వర రెడ్డి స్పందించారు. ఒక్క బీజేపీ ఎమ్మెల్యేను టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. బీజేపీ హైకమాండ్‌తో తెలంగాణ మంత్రులు టచ్‌లో ఉన్నారని మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఐదుగురు మంత్రులు సంప్రదింపులు జరిపారని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారనే మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను మహేశ్వర రెడ్డి ఖండించారు. కోమటిరెడ్డి



తమ్ముడు రాజగోపాల్ రెడ్డి టచ్‌లో ఉన్నాడో లేడో తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ చేత ఎందుకు విచారించడం లేదని మహేశ్వర రెడ్డి నిలదీశారు. రంజిత్ రెడ్డి భూములపై ఆరోపణలు చేశారు.. తర్వాత పార్టీలో చేర్చుకుని పక్కన కూర్చొబెట్టుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. టెలిఫోన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వానిది అయినందున ఆ కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్యేల గురించి మాట్లాడే స్థాయి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేదని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ సీటును వెంకట్ రెడ్డి గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. చేరికలకు సంబంధించి బీజేపీ గేట్లు తీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటలు కూడా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ ఏక్‌నాథ్ షిండే పాత్ర పోషించడానికి చాలా మంది నేతలు ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు. రాజీనామా చేసిన తర్వాత ఈటల రాజేందర్ బీజేపీలో చేరారని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఆర్ టాక్స్ వసూల్ చేస్తున్నారని మహేశ్వర రెడ్డి ఆరోపించారు. ఆర్ అంటే రేవంత్, రాహుల్, రాజీవ్.. ఇందులో ఏ పేరుతో ట్యాక్స్ వసూల్ చేస్తున్నారో మాత్రం తెలియదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రూ.1500 కోట్లు హైకమాండ్‌కు పంపించారని వివరించారు. మరో రూ.500 కోట్లు పంపించాల్సి ఉందని గుర్తుచేశారు.

## అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

కుమారుడు పీవీ ప్రభాకరరావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం



ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## జగన్ దుర్మార్గ పాలనకు అంతం పలకాలి

**అందుకే కలసికట్టుగా పోటీ చేస్తున్నాం**

**పిఠాపురంలో ఆదరిస్తే అభివృద్ధికి బాటలు వేస్తా**

**ప్రజలు తనతో కలసి నడవాలని పిలుపు**

**పిఠాపుటరం సభలో పవన్ కళ్యాణ్ పిలుపు**

**భారీగా తరలివచ్చిన ప్రజలు**

పిఠాపురం,మార్చి30

జగన్ దుర్మార్గమైన పాలనను అంతం చేయడానికే తెదేపా, భాజపా, జనసేన కలిశాయని పవన్ కల్యాణ్ అన్నారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి శనివారం జనసేనాని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన కోసం సీటు త్యాగం చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మకు ధన్యవాదాలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా మీరంతా నాతో కలసి నడవండని పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి పోటీ చేస్తానని కలలో కూడా అనుకోలేదు. అధికారంలోకి రాగానే ఆసుపత్రులన్నీ బాగు చేస్తాం. నా సన్నిహితులతో మాట్లాడి పిఠాపురంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పెట్టిస్తా. ఓడినా దశాబ్దం నుంచి ఒంటరి పోరాటం చేస్తున్నా. పిఠాపురంలో ఇల్లు కట్టుకుంటా. అన్ని మతాలు, విశిష్ఠత కలిగిన నేల ఇది. నన్ను ఓడించడానికి చిత్తూరు జిల్లా నుంచి మిథున్‌రెడ్డి వచ్చారు. మండలానికి ఓ నాయకుడిని పెట్టారు.



రూ.వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారు. వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదనే కూటమిగా వచ్చాం. కూటమి కావాలో.. వైకాపా కావాలో.. ఆలోచించుకోండి అన్నారు. మద్యం ఆదాయంలో రోజుకు రూ.24 కోట్లు జగన్‌కే వెళ్తున్నాయని ఆరోపించారు జనసేన అధినేత పవన్ ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శనివారం పిఠాపురం చేరుకున్నారు. గొల్లప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ లో ల్యాండ్ అయ్యారు. పవన్ ను చూసేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. పవన్ కు కాకినాడ ఎంపి అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, మాధురి నాయుడు, డాక్టర్ పిల్లా శ్రీధర్,వర్మ తనయుడు గిరీష్ లు స్వాగతం పలికారు. అనంతరం పవన్ కారులోంచి అభివాదం చేశారు. అనంతరం రోడ్డు మార్గంలో గొల్లప్రోలు నుంచి పి దొంతమూరు గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ వర్మ నివాసానికి వెళ్ళారు. ఈ క్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎన్నికల ప్రచారంలో తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. శ్రీపాద క్షేత్రంలో పవన్ కళ్యాణ్ వారాహి వాహనం పూజలకు అనుమతి లభించలేదు. పురూహూతిక అమ్మవారి ఆలయంలో పవన్ ప్రచార వాహనానికి పూజలు రద్దు చేశారు. నిర్ణీత గడువులోగా ప్రచార వాహనం వారాహికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోలేదని పోలీసుల వాదనగా ఉంది. పవన్ బహిరంగ సభ ఉండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. న్నికల ప్రచార పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ టిడిపి ఇంచార్జీ వర్మ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గొల్లప్రోలు నుంచి పి. దొంతమూరు వరకూ జనసైనికులు పవన్ కు ఘన స్వాగతం పలికారు. జనసేన, టిడిపి శ్రేణులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. టీడీపీ నేత వర్మ కుటుంబ సభ్యులు పవన్ ను సత్కరించారు. ఆయన మాతృమూర్తి అలివేలు మంగ పద్మావతి నుంచి పవన్ కళ్యాణ్ ఆశీర్వాదం తీసుకున్నారు. అదే సమయంలో వర్మని, సుజయ్ కృష్ణ రంగారావుని పవన్ కళ్యాణ్ సత్కరించారు. తొలి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ పిఠాపురంలో 5 రోజులు పర్యటించనున్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 2 వరకు సొంత నియోజకవర్గం పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏప్రిల్ 3న జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్న తెనాలిలో పవన్ ప్రచారం చేస్తారు. తొలి విడతలోనే అనకాపల్లి, కాకినాడ రూరల్ లో పవన్ క్యాంపెయిన్ చేయనున్నారు. ఏప్రిల్ 9న మరోసారి పిఠాపురంలో పవన్ ప్రచారం చేయడానికి ప్లాన్ చేశారు.

## ఐక్య సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

రామకృష్ణాపూర్, మార్చి 30, ప్రజా జ్యోతి
పట్టణంలోని సెయింట్ పీటర్స్ చర్చ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఇస్టర్ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రామకృష్ణాపూర్ లోని అన్ని సంఘాలను సమీకరించి సమైక్యపరిచి




యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం పాలసీ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు వారి సిలువ మరణ పునరుత్థానాల సందేశాన్ని ప్రకటించే సంఘ ఐక్య ఎక్యు మెకానికల్ మహోద్యమం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ జి రాజశేఖర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘాల నుండి వందలాది మంది క్రైస్తవులు జెండాలు పట్టుకొని ర్యాలీగా వెళ్తూ క్రీస్తు లేచాడు నిజంగా క్రీస్తు పునరుద్దానుడాయేను అని సంతోషంతో ఎలుగెత్తి చాటారు. ఈ యొక్క ర్యాలీ రాజీవ్ చౌక్, సూపర్ బజార్, రాంనగర్, రామాలయం నుండి సిఎస్ఐ చర్చి వరకు కొనసాగించారు. అనంతరం సిఎస్ఐ చర్చ్ పాస్టర్ జాషువా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శత్రువులను సైతం ప్రేమించే తత్వం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు సోదర భావాన్ని కలిగి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక చర్చి ఫాదర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీ

### నిర్వహణ అభినంద నీయం : మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మార్చి 30 (ప్రజాజ్యోతి):
గుడ్ ఫ్రైడే అనంతరం వస్తున్న ఈస్టర్ డే పురస్కరించు కుని 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నారు. శనివారం



స్థానిక క్రిస్టియ న్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... జీసస్ స్ఫూర్తితో ఈ ఆధునిక యుగంలో సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయ కమని నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మతపెద్దలు ప్రార్థనలు చేశారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీకి హజ రైన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీ నేరే డ్ మెట్ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు, దారి పొడవున రన్ ఫర్ జీసస్ అంటూ నినాదాలు చేశారు. యేసు తిరిగి లేచాడు. అంటూ పాటలు పాడు తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో బ్రదర్ సుధీర్, బ్రదర్ కె.అరుణ్ కుమార్, బ్రదర్ చంటి బాబు, ఫాస్టర్ లు జోసఫ్, డేవిడ్, శామ్యూ ల్, శరవన్, జాయ్, జార్జ్ స్టీవెన్ తదితరులు పాల్గొ న్నారు

## నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం ఉ




దయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్ బి పి ఏ ఎస్ ఎస్ ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లే అవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు.
రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈ. ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈ . ఈ దేశ్యనాయక్ ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి.వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణపై శ్రద్ధ చూపని యాజమాన్యం

మందమర్రి , మార్చి 30(ప్రజాజ్యోతి) :
సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై ఉండడం లేదని మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ, కార్పొరేట్ 11 మెన్ కమిటీ మెంబర్ శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శనివారం మందమర్రి ఏరియా కేకే 5 గని పై ఎస్సిడబ్ల్యూయు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి మీద పెట్టిన శ్రద్ధ కార్మికుల రక్షణ మీద చూపించడం లేదని మండిపడ్డారు. గనిలో రూఫ్ బోల్టింగ్ కి సంబందించిన రూఫ్ బోల్టర్ యంత్రాలు సరిగా పని చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మికుల చేతి గ్లౌజ్ లు కూడా ఇవ్వడం లేదని, వెంటనే యాజమాన్యం కార్మికుల రక్షణ కొరకు వాడే ప్రతీ వస్తువు కార్మికులకు అందజేయాలనీ కోరారు. సింగరేణి సంస్థ లాభాలలో ఉండడానికి కారణమైన సింగరేణి కార్మికుల రక్షణ కోసం రక్షణ పనిముట్లు, రక్షణ పరికరాలు అందించి కార్మికులకు ఏ విధమైన ప్రాణహాని లేకుండా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత యాజమాన్యానిదే అని గుర్తు చేశారు. అదేవిధంగా మందమర్రి ఏరియాలో నివసిస్తున్న సింగరేణి కార్మికుల కుటుంబాలకు వెంటనే సరిపడా సురక్షిత నీటిని సరఫరా చేయాలని కోరారు. అలాగే సింగరేణి యాజమాన్యం కార్మికులకు సీఎంపిఎఫ్ లోన్ లు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికయినా యాజమాన్యం స్పందించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, కేకే 5 గని



ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, ఫిట్ కమిటీ సభ్యులు, ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ నిర్మాణానికి భూదానం ఉత్తదేనా

### ప్రభుత్వ స్థలంలోనే శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆశ్రమ నిర్మాణం

### ఆశ్రమానికి సొంత జాగాను దానం చేసినట్లు ప్రకటించుకుంటున్న ఓ బడా నేత

### రాజకీయ స్వలాభాల కోసం దిగజారతారా అంటూ స్థానికుల విమర్శలు

ప్రజాజ్యోతి మార్చి 30(చెన్నూరు)
పదేళ్లుగా వృద్ధులకు, అనాథ పిల్లలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆశ్రమ నిర్మాణానికి నాలుగు రోజుల క్రితం భూమి పూజ నిర్వహించగా, పట్టణానికి చెందిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ అట్టి ఆశ్రమ నిర్మాణానికి సొంత భూమిని దానం చేస్తున్నట్లు ప్రకటించడం స్థానికంగా విమర్శలకు దారి తీసింది. శ్రీ సత్య సాయి ట్రస్ట్ పేరిట సేవే లక్ష్యంగా అనాథలకు వసతి కల్పిస్తూ, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ సత్తయ్య కృషిని పదేళ్ల క్రితమే గుర్తించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు చెన్నూరు శివారులోని సర్వే నెం 869లో గల ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆశ్రమ నిర్మాణానికి ఇప్పించడమే కాకుండా, ఎమ్మెల్యే నిధులతో బోరు కూడా వేయించినట్లు స్థానికులు చెబుతున్నారు. నేడు కొందరు అధికార పార్టీ నేతలు వారి రాజకీయ స్వలాభాల కోసం సొంత స్థలాన్ని దానం చేసినట్లు ప్రకటించడం సబబు కాదని, చేయని సేవలకు ఉత్తుత్తి ప్రకటనలు చేయడం సిగ్గుచేటని విమర్శలు గుప్పిస్తున్నారు. వృద్ధులకు, అనాథలకు అండగా నిలిచి, నిస్వార్థంగా సేవలందించడమే కాక, నేడు ఆశ్రమ నిర్మాణానికి సైతం కృషి చేస్తున్న ఆర్ఎంపీ సత్తయ్యను స్థానికులు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ స్థలాన్నే ఆశ్రమ నిర్మాణానికి కేటాయించారు
– సాధనబోయిన కృష్ణ, మాజీ సర్పంచ్ చెన్నూరు

చెన్నూరు పట్టణ సర్పంచ్ గా నేను భాద్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే అప్పటి టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆశ్రమ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించి, ఎమ్మెల్యే నిధులతో బోరు కూడా వేయించారు. కానీ నేడు కొందరు అధికార పార్టీ నాయకులు వారి రాజకీయ స్వలాభాల కోసం ఆశ్రమ నిర్మాణానికి సొంత భూమిని దానం చేసినట్లు ప్రకటించడం న్యాయం కాదు. నిజమైన నాయకుడు చేసిన సేవను ప్రకటించుకోడు కానీ కొందరు దిగజారి చేయని సేవలకు ఉత్తుత్తి ప్రకటనలు చేయడం సిగ్గుచేటు.



ఆశ్రమ నిర్మాణ పనులు పదేళ్ల క్రితమే మొదలైంది
– ఆర్ఎంపీ సత్తయ్య, శ్రీ సత్య సాయి ట్రస్ట్ వ్యవస్థాపకుడు



ఆశ్రమ నిర్మాణానికి ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని పదేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మంజూరు చేసి, ఆశ్రమానికి తనవంతు సహాయం అందించారు. నాలుగు రోజుల క్రితం మళ్ళీ భూమి పూజ నిర్వహించాము కానీ మూల రాజిరెడ్డి తన సొంత భూమిని దానం చేయడం అవాస్తవం. మేము ఎలాంటి పత్రికా ప్రకటనలు కూడా ఇవ్వలేదు కానీ కొందరు పాత్రికేయులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సొంత భూమిని దానం చేసినట్లు వార్తలు రాసారు. ప్రభుత్వం కేటాయించిన స్థలం ఆశ్రమ నిర్మాణానికి సరిపోకపోగా, కొందరు దాతలు మాత్రం ముందుకు వచ్చారు కాని వాళ్ళ పేర్లు గోప్యంగా ఉంచబడతాయి. ఆశ్రమ నిర్మాణానికి తమ వంతుగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదములు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నేరడిగొండ మార్చి 30 (ప్రజా జ్యోతి ):
నియోజకవర్గంలోని పలు పెళ్లి మండపాలలో శనివారం జరిగిన శుభకార్యాలలో పాల్గొని, నూతన



వధూవరులను తలంబ్రాలు వేసి ఆశీర్వదించి , నూతన జంటలకు శుభాకాంక్షలు తెలిపారు, కొత్త జీవితాలను పరస్పరం అవగాహన చేసుకుని నిండు నూరేళ్లు అన్యోన్యంగా ఉండాలని భగవంతుని కృప మీపై ఉండాలని అన్నారు, ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని పార్టీ మండల , స్థానిక నాయకులు ఉన్నారు.

## ఉపాధి హామీ అభివృద్ధి పనుల పరిశీలన

నేరడిగొండ మార్చి 30 (ప్రజా జ్యోతి ):
మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న కందకాల తవ్వకాన్ని మండల అభివృద్ధి అధికారి రాజు వీర్ పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు, పేర్కొన్నారు



అనంతరం ఎంపీడీవో కూలీలతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారని, రానున్న రోజులలో మిగిలి ఉన్న కావలసిన పని దినాలను పూర్తిచేసుకుని చేతినిండా ఉపాధి ఉండేటట్టు పనులు కల్పిస్తామని చెప్పారు, ఎంపీడీవో స్థానిక క్షేత్రస్థాయి సహాయకులు, పంచాయతీ సెక్రటరీకు పలు సూచనలు చేశారని పేర్కొన్నారు.

## తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజా జ్యోతి):(
గామాల్లో, మున్సిపాలిటీలలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా చూసేందుకు గ్రామాల్లో ఉన్న సమస్యల పై శనివారం మధ్యాహ్నం ఎన్.ఐ.సి. హాల్ నుండి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎ. ఈ లు, పంచాయతీ సెక్రటరీల తో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు సైతం పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు చేయించాల్సి ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుంటే వెంటనే బిగించాలని, ఇళ్లలో నల్లాలు లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ లను ఆదేశించారు. ప్రతి ఇంటికి సమానంగా నీరు అందేవిధంగా చూడాలని మిషన్ భగీరథ నీటి సమస్య ఉంటే చేతి పంపులు బోర్ల ద్వారా తాగు నీరు అందించే




విధంగా చూడాలని అదేశించారు. తాగు నీటి సమస్యలు ఉంటే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పి అడిషనల్ సి. ఈ. ఒ రామ మహేశ్వర రావు, ఎడిషన్ డి.ఆర్.డి. ఓ నాగేంద్ర, డి. ఎల్.పి. ఒ. ఒ రఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, పంచాయతీ సెక్రటరీ లు, మిషన్ భగీరథ ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజా జ్యోతి):
రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో(పీపీసీ) ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కేంద్రాల్లో కనిపించకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల(పీపీసీ) ఇంఛార్జులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే సౌకర్యంగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రబీ సీజన్ లో జిల్లావ్యాప్తంగా మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం వస్తుందని అంచాన వేసినట్లు, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కోసం 244 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి మౌలిక సదుపాయాలతో ఏప్రిల్ పదో తేదీ లోపు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో




సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫొటోలు, ఫ్లెక్సీలు కేంద్రాల వద్ద కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా కనీస మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జులు, ఐకేసీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్ లో 370 ఓట్లు సాధించేలా కార్యకర్తలు పని చేయాలి

### – బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ

వనపర్తి టౌన్, మార్చి 30 (ప్రజా జ్యోతి):
మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చూడాలని ఉద్దేశంతో చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం శుభదాయకమని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. శనివారం వనపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో చిమనగుంట పల్లి గ్రామానికి చెందిన యువకులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కే. వెంకటస్వామి, బక్కి స్వామి, బక్కి విజయ్ కుమార్, కందూరి శివ, అరకటం బాలు, ఆరకటం శివ, వాకిటి యాదగిరి, గువ్వల భాస్కర్, పెద్ద బూది గొపాల్
పోతురాజు శేఖర్ బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కూడా రాబోవు 43 రోజులు నేనే పార్లమెంట్ అభ్యర్థిని అనే లక్ష్యంతో పనిచేసి జాతీయ పార్టీ నిర్దేశించిన లక్ష్యం ప్రతి పోలింగ్ బూత్ లో 370 ఓట్లు సాధించేలా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాలని అందులో వనపర్తి
నియోజకవర్గం అగ్రభాగాన ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బి కుమారస్వామి బాశెట్టి శ్రీను, పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కదిరే మధు, బొడ్డుపల్లి వెంకటేష్ రవి నాయక్ అరవింద్ మాజీ మండల అధ్యక్షులు ఎద్దుల దేవేందర్ ఓబీసీ
మోర్చా అధ్యక్షులు వాకిటి సుదర్శన్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు వెంకటేష్ నాయుడు రాము జైపాల్ రెడ్డి నవీన్ సాగర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం


## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి : మంత్రి జూపల్లి

**అసెంబ్లీ ఎన్నికల్ల ఫలితాలనే పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం చేయాలి**

**కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల విస్తృత స్థాయి సమావేశం**

గద్వాల్ (ప్రజాజ్యోతి) మార్చి 30:

శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో గద్వాల్,అలంపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు,మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య విరు మాట్లాడుతూ..పోల్ మేనేజ్‌మెంట్‌లో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర కీలకమని, అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పునరావృత్తం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపునకు గట్టిగా పని చేయాలని సూచించారు.ఏన్నికల ప్రచారాన్ని ముమ్మరంచేయాలన్నారు. ఎన్ని కల్లో ఎవరు ఏబాధ్యతలు చేపట్టాలో ముందుగానే ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరత్రా పనులు పక్కన పెట్టి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని సూచించా రు.ప్రతి బూత్‌ను సందర్శించి ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సూచించారు.కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు,నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి,గద్వాల్ జిల్లా జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య,మాజీ ఎంపీ మందా జగన్నాథం, ఏఐసీసీ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అబ్రహం, గద్వాల్ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్**



మహబూబ్ నగర్ మార్చి 30 ( ప్రజాజ్యోతి బ్యూరో )

అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని ఫత్తేపూర్‌లో శని వారం బొడ్రాయి పండుగ సందర్భంగా జరిగిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫత్తేపూర్ లోని భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని, కొండపై వెలసిన రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, చెన్నయ్య, పాండు, నర్సింహా , నరేష్, కృష్ణ జీ, నాయక్, బాలరాజు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జెడ్పీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం



మహబూబ్ నగర్ మార్చి 30 ( ప్రజాజ్యోతి బ్యూరో )

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానానికి జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు శనివారం జెడ్పిటీసీలు ప్రతిపాదన సమర్పించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ఇటీవల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 11మంది జెడ్పిటిసిలు జిల్లా కలెక్టర్ ను కలిసి అవిశ్వాసతీర్మానానికి అనుమతించాలని కోరారు.

## బొడ్రాయి పండుగ వేడుకలలో పాల్గొన్న ఎంపి మాజీ మంత్రి

మహబూబ్ నగర్ మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )




మండల పరిధిలోని ఫతేపూర్‌లో శనివారం నిర్వ హించిన బొడ్రాయి పండుగ వేడుకలలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నా రు. గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని అన్నారు. తమ గ్రామానికి ఎలాంటి అరిష్టం జరగొద్దని.. పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ప్రజలు అందరూ గ్రామా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. భవిష్యత్ తరాలకు వీటిని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఫతేపూర్ గ్రామానికి తాగునీటితో పాటు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి పని చేసి పార్టీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి విజయానికి కృషి చేయాలనీ కోరారు. ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన తప్పుడు వాగ్దానాలను నమ్మి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, ఫతేపూర్ ఎంపీటీసీ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో కాంగ్రెస్ పార్టీ తప్ప వేరే పార్టీకి స్థానం లేదు

**- బిఆర్ఎస్ ను వీడిన మహబూబ్ నగర్ ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు, క్రిస్టియన్ పల్లిలోని డబుల్ బెడ్రూం వాసులు**

**- 523 సర్వే నెంబర్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్**



మహబూబ్ నగర్ మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మహబూబ్ నగర్ జిల్లా ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ముక్తార్ ఖాన్, శేఖర్, ఆరీఫ్, డబుల్ బెడ్రూం కాలనీ నుంచి పాండు, కళావతి ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో ఇతర పార్టీలకు చెందిన నాయ కులు కార్యకర్తలు చేరుతున్నారని, మహబూబ్ నగర్ లో ఏ పార్టీకి ఇక స్థానం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్రిస్టియన్ కాలనీ లో ని 523 సర్వే నెంబర్ లో ఉన్న అన్ని సమస్యలను పార్లమెంటు ఎన్నికల అనంతరం కోడ్ ముగిసిన వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని, అలాగే ప్లంబర్ అసోసి యేషన్ సభ్యులకు కావాల్సిన కమ్యునిటి హాల్ నిర్మా ణం కోసం సహకరి స్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, చేరికల కమిటీ చైర్మన్ సత్తూరు చంద్రకు మార్ గౌడ్, సిజె బెనహర్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కెరి అనిత, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి , వాజిద్, మహేష్, ఊర్మిళ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



రాజోలి, మార్చి 30, (ప్రజాజ్యోతి) :

మండలంలోని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని అంటూ జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జులేకల్ మధు వినతిపత్రం అందజేశారు. చాలి చాలని జీతంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం 4,5 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని, లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో ఖాజాకి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా మద్దతు డికే అరుణకే

**మాగనూరు సభలో స్థానికుల హామీ**



మహబూబ్ నగర్ మార్చి 30 ( ప్రజాజ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఎన్ని కల ప్రచారంలో జోరందుకుంది. శనివారం మక్తల్ నియోజకవర్గంలోని మగనూరులో కృష్ణా, మగనూరు మండలాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ, మాగనూరు పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను అరుణమ్మ దృష్టికి తెచ్చిన నేతలు పార్టీ అభ్యర్థి డికే అరుణ గెలుపునకు చేయాల్సిన పనులపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ మగనూరులో బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ఇంకా ప్రతి పక్ష నేతగానే మాట్లాడుతున్నారని, ప్రతి ఎన్నికల్లో డ్రామాలు చేయడం మందిని మోసం చేయడంలో ఆయన దిట్ట అని ఎద్దేవ చేశారు. అయన లోకల్ కాదు.. ఆయన అభ్యర్థి లోకల్ కాదు ఇక్కడొచ్చి డ్రామాలు ఆడితే ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. పాల మూరు బిడ్డగా పద వులు ఉన్నా.. లేకపో యినా.. పాలమూరు ప్రజల తో నే ఉన్నా.. ప్రజల కష్టసుఖాల్లో, అభివృద్ధి లోనూ నేను న్నా పాల మూరు బిడ్డగా మీ ముం దుకొచ్చా ఆశీర్వ దించండి.. అభివృ ద్ధిని పరిచయం చేస్తా అన్నారు. దేశం కోసం మో డీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలు అంతా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ వాళ్ళు ఏమి చేయ లేదు కాబట్టి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఓ ఆడబిడ్డ గా నేనేమి అనలేను అని అనుకుంటు న్నారేమో..? బిడ్డ ఖాబార్దార్ ఆటు చిట్టెం నర్సి రెడ్డి బిడ్డ గా.. అటు సత్య రెడ్డి కోడ లిగా... భరత సింహా రెడ్డి భార్యగా నేను ఎప్పుడు ప్రజాసేవలోనే ఉంటాను.. ఉంటున్నానుఅని అన్నారు.



## విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలి

**ప్రయాగ్ స్కూల్ లో సృజనాత్మకంగా అకాడమిక్ ఎక్స్ పో నిర్వహణ లో ఎమ్మెల్యే విజయుడు**

మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 30.





జోగుళాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా లో స్థానిక మండలం పరిధిలో ప్రయాగ్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశా లో శనివారం అకాడమిక్స్ ఎక్స్ పో కార్యక్రమం ఘనం గా జరిగింది. విద్యార్థులు తమ ప్రతిభకు సృజనా త్మకను జోడించి టెక్నాలజీతో ముందుకు పోతున్న ఈ ప్రదర్శనాలలో ఉంచారు వైజ్ఞానక గణిత భాష భౌగోళిక సంబంధిత అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ అకాడమిక్ ఎక్స్ పో కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా అలంపూరు ఎమ్మెల్యే కే విజయుడు విచ్చేసి విద్యా ర్థులకు ప్రదర్శించిన అంశాలను ప్రాజెక్టులను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలలో చదువుకున్నవి పట్టు సాధించేందుకు ఈ అకాడమిక్ ఎక్స్ పో భాగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల యజమాన్యం ఎమ్మెల్యే ఈ కార్యక్రమమునకు విచ్చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు..ఎమ్మెల్యే పిల్లలకు ఒక సూచన చెప్పారు మీరు కష్టపడి చదివి స్కూలుకి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని,పిల్లలకు మీరు ఇప్పుడు ఎంత కష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉంటారు అన్ని పిల్లలకు సూచన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయవంతం కావడానికి త్వరపడిన ప్రధాన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి యజమాన్యం అభినందనలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలుగొట్ల పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి, జిల్లా మత్స్య సంఘం చైర్మన్ గోపాల్. బిఆర్ఎస్ నాయకులు రఘు రెడ్డి, రఫీ,బాషా, ప్రయాగ్ స్కూల్ యజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కలవరం

**రెండు సామాజిక వర్గాల మధ్య వార్ బయటపడ్డ వైనం**


గద్వాల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 30 :



జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశ కార్యక్రమ నికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ పార్లమెంటు శాసనసభ్యుడు అంత జగన్నాథం మాజీ ఎమ్మెల్యే అబ్రహం,వీరంతా హాజరై కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశ కార్యక్రమం జరుగుచున్న సమయంలోఒకే సామజిక వర్గం వ్యక్తులు స్టేజిపై వాగ్వాదంతో సమా వేశాన్ని గందరగోళం చేస్తూ ముఖ్యఅతిధులకు సఖ్యత లేదనే సమాచారం ఇవ్వడానికేనా చేసిన కుట్రనా.కాంగ్రెస్ లో మరోవర్గనికి మరో సామాజిక వర్గం నాయకులు పావులు అయ్యారా.గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వంత పార్టీలో వ్యక్తులు పక్క పార్టీకి ఉప్పు అందించారనే ఆరోపణలు మానక ముందే. మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో మరో పార్టీని గెలిపించడానికే ఈ కుట్రలు జరుగుతున్నాయా.అనే సందేహం కార్యకర్తల మధ్య మేదులు తున్న అంశం.తోపులడిన నాయకులను సంధి చేయాల్సిన నాయకుడే కారులో పెట్టుకొని అటుఇటు తిప్పుతూ అగ్నికి ఆజ్యం పోసే పనిలో కాంగ్రెస్ మరో వర్గం దీని వెనుక అంతర్యం ఏంటి ఉమ్మడి మహబూబ్నగర్ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్ పై చేయి చేయి చేసుకున్న నాయకులు.ఇది ఎవరు ద్వారా జరుగుతుంది ఎంతవరకు దారితీస్తదో వేచి చూడాలనుకున్న కార్యకర్తలు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**విద్యార్థుల ఆత్మీయ వీడుకోలు పలకరింపులు**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 30: నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలం లో జరిగిన పదవ తరగతి పరీక్షలు శనివారం ముగిశా యి.కొత్తపల్లి,మద్దూరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు మద్దూరు మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాలలో 865 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు మాత్రమే గై ర్హాజరు అయ్యారు.చివరి రోజు కావడంతో విద్యార్థులు ఆత్మీయంగా పలకరించి కుని తమ గ్రామాలకు వెళ్ళి పోయారు.భవిష్యత్ గురించి ఒకరి నొకరు చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దూర్ పోలీసుల దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి30:



నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొమ్మూ రు వాగు నుండి కొమ్మూరు గ్రామానికి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలి స్తున్న నాలుగు ట్రాక్టర్లను మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు.

## ప్రశాంతంగాముగిసిన పదవ తరగతి ప్రధాన పరీక్షలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 30:** జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని 20 పదవ తరగతి పరీక్షా కేంద్రాల లో ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా పకడ్బం దీగా సిసిటివి నిఘా మధ్య నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా సాంఘిక శాస్త్రం పరీక్షకు 3,547మంది విద్యార్థులకు పరీక్షకు దర ఖాస్తు చేసుకోగా 3536 మంది విద్యార్థులు హాజరైనట్లు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీసు వారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, జిల్లా కలెక్టర్ గారి ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫోన్ వాడకుండా నిషేధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 4 సెంటర్లను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, గణపురం, భూపాలపల్లి మండలాల లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ 3 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖి చేసినట్లు వారు తెలిపారు.పరీక్షల అనంతరము విద్యార్థులు సంతోషంతో కేరింతల నడుమ వారి వారి స్వగృహాలకు తల్లిదండ్రులతో వెళ్లడం చాలా సంతోషంగా అనిపించింది.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ సేవ కేంద్రం ప్రారంభం

* కక్షిదారులు వినియోగించుకోవాలన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు




**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, మార్చి 30.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ సేవ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు పి. నారాయణ బాబు ప్రారంభించారు. కేసుల యొక్క స్థితిని మరియు కేసు వాయిదా ఏ తేదీన వుంది అని తెలుసుకోవాలని అనుకునే వారు ఈసేవాకేంద్రం లో సంప్రదించాలని జడ్జి గారు అన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ సేవ కేంద్రం కోర్టు న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జడ్జి గారు తెలిపారు. వివిధ కేసులలో చిక్కుకొని కోర్టుకు హాజరవుతున్న కక్షిదారుల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేసినట్టు జడ్జి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ కే. జయరాం రెడ్డి గారు, జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల గారు, ఏ. ఓ. శ్రీమతి అనిత వాణి గారు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనేది రెండో ఇన్నింగ్స్

*జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 30:** పదవి విరమణ చేసిన ఉద్యోగులు కుటుంబం, బంధు మిత్రులతో కలిసి సుఖ సంతోషాలతో గడపటానికి రెండో ఇన్నింగ్స్ అవకాశంగా భావించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే IPS పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ రెడ్డి, వెంకటయ్య, గోపాల్ రెడ్డిలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి, వారిని ఘనంగా సన్మానించి, వారి కుటుంబ సభ్యులకు గృహోపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ దాదాపు 38 ఏళ్లుగా విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి,ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బులను ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరపున తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత మర్కాల యాదిరెడ్డి, పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా, విద్యార్థినిలకు గాయాలు

**చిట్యాల మార్చి 30 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి రాస్తున్న విద్యార్థుల ఆటో బోల్తాపడడంతో స్వల్ప గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల వద్ద చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పదవ తరగతి వార్షిక పరీక్ష స్థానిక సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల సెంటర్కు ప్రైవేటు వాహనం ద్వారా తరలించారు. కాగా వాహనం దిగుతున్న క్రమంలో ఒక్కసారిగా ఆటో వంపులో పడిపోయింది. వెంటనే స్థానికులు విద్యార్థులను బయటకు లాగి స్థానిక ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

## కలగానే మిగులుతున్న
# కలికోట - ఓడేడు బ్రిడ్జి



**టేకుమట్ల మార్చి 30 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండలంలోని కలికోట - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి కలగానే మిగులుతుందని ఎం ఆర్ పి ఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016సంవత్సరంలో అప్పటి స్పీకర్ మధుసూదనా చారి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు సుమారు 47 కోట్ల వ్యయంతో అట్టహాసంగా శంకుస్థాపన చేసిన ఇప్పటి వరకు పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు.కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల ఓట్ల హామీ కి మాత్రమే పరిమితం అవుతుందని, ఎన్నికలు ఐపోగానే గెలిచిన నాయకులు ఈ బ్రిడ్జి నిర్మాణం గురించి ఊసెత్తడం లేదని,,ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ఐతే రెండు జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యం పెరుగుతుందని, గోదావరిఖని, మంచిర్యాల కు దూరం తగ్గుతుందని, అదేవిదంగా ఓడేడు గ్రామ రైతుల వ్యవసాయ భూములు, గీత కార్మికులు నిత్యం మానేరు దాటవలసిన పరిస్థితి ఉందని, వర్షాకాలంలో వాళ్ళు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మానేరు దాటుతున్నారని, నీటి ప్రవాహానికి కొంతమంది గల్లంతు అయ్యి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇన్ని అవస్థలుపడుతున్నా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని ఇకనైనా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టి సారించి కలికోట - ఓడేడు బ్రిడ్జి నిర్మాణం తొందరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మళ్లీ వర్షాలు మొదలయితే రాకపోకలు నిలిచిపోతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసుల సమావేశం

- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు



**వాజేడు, ప్రజాజ్యోతి:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సూచనల మేరకు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ, చత్తిస్ ఘడ్ సరిహద్దులో గల ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారులు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పేరూరు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటాపురం ఎస్ఐ ఆర్.అశోక్, వాజేడు ఎస్ఐ సిహెచ్.వెంకటేశ్వరరావు, పేరూరు ఎస్ఐ జి.రమేష్, ఆలుబాక ఎస్ఐ కె.తిరుపతి రావు, సరిహద్దు రాష్ట్రమైన చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హబులాల్ చంద్రకార్, భద్రకాళి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యవతి సాహు, సబ్ ఇన్స్పెక్టర్లు మహేశ్వర శంకర్, సురేష్ బిన్ లు కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు తీవ్రవాదుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుట కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ లను పెట్టి అక్రమ డబ్బు, మద్యం కట్టడి చేసేందుకు తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.

## జిలుగుల గ్రామంలో ఘనంగా నవగ్రహాల ప్రతిష్టాపన



-నవగ్రహాల విగ్రహాల ప్రదాత తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి, మార్చి 30 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలోనీ హనుమాన్ టెంపుల్ లో మూడు రోజులపాటు నవగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి నవగ్రహాలను బహుమానం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఊరుకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో నేడు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో టెంపుల్ కమిటీ యొక్క సూచనల మేరకు నవగ్రహాలను బహుమానం ఇవ్వడం జరిగిందని.. ఆ ముక్కోటి భగవంతుల దైవ ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తోడ్పడుతానని తెలిపారు ఈ నవగ్రహాల దేవుళ్ళ ఆశీస్సుతో గ్రామంలోని ప్రజలు పాడి పంటలతో , సుఖశాంతులతో ప్రజలందరూ ఆనందంగా జీవించాలని అభివృద్ధి గా ముందుకు సాగాలని కుటుంబ సమేతంగా హోమ పూజ కార్యక్రమంలో ఆ భగవంతుడునీ వేడుకున్నానము అని, ఆ దైవానుగ్రహ ఆశీస్సులు నాపై ఉండినట్లయితే గ్రామానికి మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని గ్రామానికి నవగ్రహాలను బహుమానంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు గౌరవ సభ్యులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి జిలుగుల హనుమాన్ గుడి చైర్మన్ అధ్యక్షులు కత్తిల లింగారావు ఉపాధ్యక్షులు పల్లె రాజయ్య సభ్యులు ముష్కే కుమార స్వామి ఆరెపల్లి సమ్మయ్య తంగళ్ళపల్లి జయ దుగ్యాల లింగారావు సభ్యులు పోతూ లింగారెడ్డి రావుల రాములు గ్రామ సలహాదారులు పెద్దిరాని రావుల ప్రదీప్ రావుల రమేష్ పెద్ది కిషన్ రెడ్డి జోగిరెడ్డి చంద్రయ్య ఆరేపల్లి రాజయ్య మనోహర్రావు గ్రామ ప్రజలు యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు



**దేవరుప్పుల మార్చి 30 (ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, నూతన మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మాదాపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డీ మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. మన ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గత పదేళ్లుగా పార్టీలో కష్ట పడినా కూడా బీఆర్ఎస్ లో సముచిత స్థానం దక్కలేదు అని పార్టీ మారిన వారన్నరు. పార్టీ మారిన వారిలో మాజీ వార్డు సభ్యులు వర్రె కొమురయ్య, గుర్రం యాకయ్య, బూత్ కన్వీనర్ పందేనబోయిన పెద్ద మల్లేష్, ప్రైమరీ స్కూల్ చైర్మన్ నందన బోయిన గణేష్, మారోజు బ్రహ్మాచారి, సాంబయ్య, బుచ్చిరాములు, సుంకరి సోమయ్య, కొడగాని రాజాలు, యాదవ సంఘం ఉపాధ్యక్షులు వర్రే కొమురయ్య, వర్రే అశోక్, చిలుకాని మహేష్, చిలుకాని శోభన్, జట్టి సుధాకర్, పేరపు వెంకటస్వామి, బందేల యాదగిరి, పందెన బోయిన శ్రీను, మడికొండ మహేందర్, బెజగం మల్లయ్య, బెజగం కుమార్, సోమకొండయ్య, గుర్రం రాములు, సాయిలు, విక్రమ్, వెంకటయ్య, కందుకూరి చిన్న ఎల్లయ్య, గుర్రం ప్రవీణ్, కందుకూరి యాకన్న, ఐలమ్మ, గుర్రం లక్ష్మి, కందుకూరి లక్ష్మి, శోభ, పలువురు మహిళా నాయకురాల్లు చేరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీమంతుడు శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు కొడగాని రాం చందర్, చిలుకాని అనిల్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొటిక ఐలమల్లు, చిలుకాని యక్నన, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ఏనుగుతుల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాది కడియం శ్రీహరి

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి

**రఘునాదపల్లి, మార్చి 30, ( ప్రజా జ్యోతి) :** అవకాశవాది కడియం ఏ రాజకీయ పార్టీలో ఉన్న పదవులు ఆశించే కడియం శ్రీహరి కాంగ్రెస్ కు వస్తున్నాడని అలాంటి నాయకుడు కాంగ్రెస్ కు అవసరం లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తు కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పదవుల కోసం టిడిపి నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి ఇప్పుడు అదికార దాహంతో పాటు తన కూతురు. కావ్యను ఎంపిగా చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రయత్నిస్తున్నాడని మాటుగా విమర్శించారు. 30 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు, అణచివేత దోరణి అవలంబించిన కడియం శ్రీహరి అధికారం కోసమే కాంగ్రెస్లోకి చేరుతున్నాడన్న విషయాన్ని కాంగ్రెస్ అది నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని, కడియం మాదిగల ఆస్తిత్వంతో పాటు ఆత్మ గౌరవాన్ని కాలరాసిన దళిత ద్రోహి అని ఆరోపించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు ద్రోహం చేసి తన కూతురిని ఎంపిగా గెలిపించుకోవడానికే, కడియం కావ్యకు వరంగల్ ఎంపిగా బీఆర్ఎస్ టికెట్ ఇచ్చినప్పటికి కాదని కాంగ్రెస్ టికెట్ ఆశించే పార్టీలో చేరడానికి తండ్రి కూతురు కలిసికట్టుగా నాటకం ఆడుతున్నారని పలువురు నాయకులు వాపోయారు. కడయం శ్రీహరి కాంగ్రెస్లో చేరే ముందు అటు బిఆర్ఎస్ కు ఇటు బిఆర్ఎస్ టికెట్ గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు



డిమాండ్ చేశారు. మాదిగల ఆత్మగౌరవం కాపాడడానికి వరంగల్ ఎంపిగా సింగపురం ఇందిరకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని అన్నారు. ఈ నెల 31న (ఆదివారం) స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో సుమారు 30 వేల మంది కార్యకర్తలతో సింగపురం ఇందిరకు మద్దతుగా పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సమావేశంలో నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, కోళ్ల రవి, మంద రమేష్, మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**టేకుమట్ల మార్చి 30 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలం కేంద్రంలో ఇటీవల భూపతి వీరయ్య అనారోగ్యంతో మరణించిన్నారు. విషయం తెలుసుకున్న సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, వి సి కె విముక్త చిరుతల పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సంగి రాజు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## నాపై వచ్చిన వార్తలు అవాస్తవం

కడగుట్ట తండ మాజీ సర్పంచ్ రమాదేవి మోహన్ నాయక్



**కొడకండ్ల / జనగామ, మార్చి 30 (ప్రజాజ్యోతి):** కడగుట్ట తండా మాజీ సర్పంచ్ పార్టీ మారినట్లుగా శనివారం రోజున పలు పత్రికలలో వార్త ప్రచురితమవడం పట్ల కడగుట్టతండ మాజీ సర్పంచ్ ధరావత్ రమాదేవి మోహన్ నాయక్ స్పందించారు. శనివారం ఆమె మాట్లాడుతూ కడగుట్ట తండా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ వచ్చిన వార్తలు అవా స్తవమని ఆమె ఖండించారు. తాము బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

## గ్రామాలల్లో మద్యం అమ్మితే కఠినచర్యలు



**టేకుమట్ల మార్చి 30 ప్రజాజ్యోతి న్యూస్** పార్లమెంట్ ఎలక్షన్లో భాగంగా ఎవరైనా గ్రామాలల్లో మద్యం, గుడంబా, అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ అన్నారు. మండలంలోని రామకృష్టాపూర్(వి) గ్రామానికి చెందిన మంచాల మల్లయ్య, గర్మిళ్లపెల్లి గ్రామానికి చెందిన కటకం శ్రీనివాస్ అక్రమ మద్యం అమ్ముతుండగా పట్టుకున్నామని వారిని మండల తహసీల్దార్ విజయలక్ష్మి ముందు బైండొవర్ చేశామన్నారు.కార్యక్రమంలో ఏ ఎస్ఐ పి. అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరమారసించిన బిఎన్ఆర్కెఎస్ నాయకులు

**రఘునాథపల్లి, మార్చి 30( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో తూడి సమ్మయ్య తల్లిగారు ఎల్లమ్మ మరణించి నా విషయం తెలవగానే భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మ గళ్ళ కృష్ణ,, జనగామ జిల్లా కోశాధికారి తూడి అంజయ్య బి ఎన్ ఆర్ కే ఎస్ మండల ప్రచార కార్యదర్శి తుడి సమ్మయ్య,, మరియు మండల కార్మికులు,బి ఎన్ ఆర్ కే ఎస్ నిడిగొండ గ్రామ అధ్యక్షులు తిప్పారపు ప్రకాష్, గొల్లూరి మల్లయ్య,బిక్షపతి, యాదగిరి, శంకర్, బాలరాజు, గొల్లూరి కృష్ణ, రాస మల్ల ఎల్లేష్ మేకల యాదగిరి సానాదుల వెంకటయ్య గడ్డం స్వామి బిర్రు యాదగిరి, మారపాక యాదగిరి, మహేందర్,,రాస మల్ల శ్రీను మహేందర్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

కొండ మల్లేపల్లి మార్చి 30 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా విధులు నిర్వహించడంతో పరీక్షలు సజావుగా ముగిశాయి.



కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మటిల్డ హై స్కూల్, నాగార్జున గ్రామర్ హై స్కూల్, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో నాలుగు పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 18వ తేదీన పరీక్షలు ప్రారంభం కాగా తెలుగు సెకండ్ లాంగ్వేజ్‌గా ఉన్న విద్యార్థులు శనివారం చివరగా సోషల్ స్టడీస్ పరీక్ష రాశారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు అధికారులు మౌలిక వసతులు కల్పించారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్‌లకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను నో సెల్‌ఫోన్ జోన్‌లుగా ప్రకటించడంతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్లు బృందాలు పరీక్షకేంద్రాలను తనిఖీ చేశారు.

## ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన

నార్కట్ పల్లి మార్చి 30( ప్రజా జ్యోతి) మండుతున్న ఎండలలో పరిక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనం కలగడానికి ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.నార్కట్ పల్లి మండల కేంద్రంలో పదవ తరగతి పరిక్షా కేంద్రాలలోని



విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను వారు అందజేశారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.మండలంలోని పలు గ్రామాల నుండి విద్యార్థులు పరిక్షలు రాయడానికి వస్తుండటంతో,ఎండ వేడికి అధికంగా ఉంటుండడం వలన విద్యార్థులకు మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశానన్నారు. మా యొక్క సంస్థ ఆధ్యర్యంలో రానున్న రోజుల్లో ఇంకా ఏన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో హెూంగార్డ్ శ్రీనివాస్ చారి,యువజన నాయకుడు దైద నాగరాజు,ఎల్లాచారి,లింగస్వామి,ముఖేష్,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మార్చి 30 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో శనివారం జరిగిన కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సన్నాహక సమావేశంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ




పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి , కొండమల్లేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ మాజీ సర్పంచ్లు , ఎంపీటీసీ లు , మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయ కార్యదర్శి గా భాస్కర్ నియామకం

భువనగిరి మార్చ్ 30 ప్రజాజ్యోతిజి భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి,జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ఉడుత భాస్కర్ ని నియమిస్తూ జిల్లా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేసారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను కార్యాలయ కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడి కి రాష్ట్ర నాయకులు పడమటి జగన్ మోహన్ రెడ్డి కి పట్టణ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## నాంపల్లిలో త్వరలో వరి ధాన్యం కొనుగోలుకు సన్నహాలు

నాంపల్లి,మార్చి,30(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించడానికి సన్నహాలు చేస్తున్నట్లు నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.వరి ధాన్యం పండించిన రైతులు ధాన్యాన్ని తమ తమ కల్లాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకుని, మట్టి పెల్లలు, తాలు, చెత్త, గడ్డి




లేకుండా,17శాతం కంటే తేమ శాతం తక్కువగా ఉండేలా చూడాలని, కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని గట్టుపల్లి నర్సిరెడ్డి రైతులకు సూచించారు.రైతుల పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారీలకు విక్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, మధ్య దలారీల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారని, రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన మధ్య దళారీలు బినామీ పేర్లతో కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి సొమ్ము చేసుకునే అవకాశం ఉందని, అట్టి అవకాశాన్ని రైతులు దళారీలకు ఇవ్వవద్దని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నాంపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభిస్తామని తెలిపారు.

# భారంగా మారిన బతుకులు

**-ఆధరణ కోల్పోతున్న కుమ్మర్లు**

**-కుండల తయారీకి పెరుగుతున్న వ్యయం**

**-కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి**

**-పేదోడి ఫ్రిజ్ అనగానే చులకన భావం**



నిడమనూరు,మార్చి30(ప్రజాజ్యోతి): చేతి వృత్తులకు రోజు రోజుకి ఆధరణ కరువవుతోంది. ముఖ్యంగా కుమ్మరి కులాన్ని పట్టించుకునే ప్రభుత్వాలు గానీ లేదా పాలకులు గానీ కరువయ్యారు. గుండ బ్రహ్మ వంశానికి చెందిన వారై కలియుగంలో శాలివాహనులుగా పిలవబడుచున్న కుమ్మరులకు,వారి చేతి వృత్తికి ఆధరణ కరువైంది. వారి జీవిత భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిపోయింది. కండలు కొనే వారు లేక కుటుంభ పోషణ భారంగా మారింది. వేసవి కాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గుర్తుకు వచ్చేది చల్లని మంచినీరు. అవి పోయడానికి అవసరమైన చల్లని కుండలు, లేదా రంజాన్ లు. మరి ఇవి ఎలా తయారవుతాయి...? ఎక్కడ తయారవుతాయి...? ఎవరు తయారు చేస్తారు...? ఎక్కడ లభిస్తాయి...? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరికి రావడం సహజం. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నకొద్దీ కుండల్లో నీటిని ఎంతగా త్రాగితే అంతగా మన ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు, నిపుణులు చెబుతుంటారు. కానీ తయారు చేసే వారికి మాత్రం ఆధరణ కరువవుతోంది. పేదోడి ఫ్రిజ్ గా పిలవబడే కుండలలో నేటి తరం ప్రజలు ఎందరు చల్లని నీటిని త్రాగుతున్నారు.. చెప్పండి. ప్రతి ఒక్కరూ వేల రూపాయలు ఖర్చుపెట్టి బ్రాండెడ్ ప్రిజ్లను వాటిలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ బాటిల్స్ లోని నీటిని త్రాగడానికి ఇష్టపడుతున్నారే తప్ప కుండలను మాత్రం ఏ ఇంట్లోను చూడలేక పోతున్నాము. గత రోజుల్లో ప్రతి ఇంట్లో ఇక ప్రక్కన ఇసుక వేసి దానిపై కుండను ఉంచి వాటిలో నీటిని నింపుకొని త్రాగేవారు. ఆరోజుల్లో ప్రజలు చాలా ఆరోగ్య వంతంగా కూడా ఉండేవారు. నేటి ప్రజలకు అది మొరటుగా కనిపించడం మన దురదృష్టకరం. మండు టెండలో రెండు కుండలైనా అమ్ముడు పోవా...? అంటూ ఎండని పైతం లెక్క చేయకుండా తాను చేసిన కుండలను రోడ్డుపై పెట్టుకొని గిరాకి కోసం ఎదురు చూస్తూ కుమ్మర్ల కాలం వెళ్ళదీస్తున్నారు. రోజంతా కూర్చుంటే దయగల మారాజు లైవరైనా కుండలు కొనుక్కుంటే ఆ రోజు పండగలా భావించే కుమ్మరులు ఎందరో నిర్భాగ్యులు ఆదరణ కోల్పోతున్నారు. కనీసం నేను కుమ్మరి వాడిని అని వుప్పుకోలేక పోతున్నారు. కుమ్మరి కుండలతో ప్రజలకు అవసరాలు లేవా..? రావా..? అని ప్రశ్నిస్తున్నారు. కుండల ప్రాముఖ్యత : భూమిపై ప్రాణం ఉన్నంతవరకూ మట్టికుండలు ఎంతగానో ఉపయోగపడతాయి. చావు పుట్టుకల్లో కుండలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంతేగాక వివాహాలకు, గృహ ప్రవేశాలకు, జాతరలకు, దేవుడి కళ్యాణాలకు, భోనాలకు, చలివేంద్రాల ఏర్పాట్లకు ఇలా ప్రతి దానికి మట్టి కుండలు లేదా మట్టి పాత్రలు ఏదైనా సరే కుమ్మరి కుండలతోనే అవసరం ఉంది. అంతేగాక కల్లుగీతకు గతంలో మట్టికుండలను ఉపయోగించే వారు. ప్రస్తుతానికి వైద్యుల సలహాల మేరకు మట్టి పాత్రలలో వంటలు చేయాలని ప్రచారం



చేయడంతో వంట పాత్రలు కూడా మట్టితోనే తయారు చేయించుకుంటున్నారు. మట్టి పాత్రలలో వంటలు చేయడం వలన రుచితో పాటుగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చుననే నగ్న సత్యం ఈ తరం యువకులకు ఎందరికి తెలుస్తుంది. ఇలా మట్టి కుండలతో ప్రతి ఒక్కరికీ అవసరాలు ఎన్నో ఉన్నాయి. గతంలో వివిద క్లబ్బు కార్యాలయాలు, సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఫ్యాన్స్ లు ఇలా ప్రతి వారు చల్లని చలి వేంద్రాలను ఏర్పాటు చేసి కుండలలో నీటిని ప్రజలకు అందించేవారు. ఇప్పుడు అవికూడా. కనుమరుగయ్యాయి. దీంతో కుమ్మరులకు గిరాకీ బాగా తగ్గుముఖం పట్టింది.

**-కుండల తయారి చాలా ఖర్చులతో కూడిన పని**

మట్టికుండల తయారీ అనేది చాలా ఖర్చుతో కూడుకున్న చేతిపని. వేసవికాలం రాబోతుందంటే చాలు కుమ్మరులు చాలా బిజీ గా ఉంటారు. ఎందుకంటే సంవత్సరం మొత్తం ఖాళీగా ఉండి ఒక్క వేసవి కాలం మాత్రమే కుండల తయారీకి అనుకూలంగా వాతావరనం ఉంటుంది కాబట్టి. దాదాపుగా 20 నుండి 30 కిలోమీటర్ల దూరం వెళ్ళి అనుకూలమైన చెరువుమట్టిని సేకరించాలి. అక్కడ సంబంధిత అధికారులు, గ్రామస్థులకు కొంత ముదుపులు చెల్లిచాల్సి వస్తుంది. అది కూడా నేటి రోజుల్లో కరువైనట్లు సమాచారం. చెరువునుండి ఎరమట్టి, నల్లమట్టిని సేకరించి దానిని ఎడ్ల బండులపై ఇంటికి తీసుకురావలంటే దాదాపుగా ఒక్కబండికి రూ. 2వేల నుండి రూ. 30వేల వరకు ఖర్చులు అవుతాయంటున్నారు కుమ్మర్లు. వాటిని తమ వృత్తి నైపుణ్యంతో వివిద భాగాలలో కుండలుగా తయారు చేసే వరకు ఒక్కోకుండ ధర రూ. 100 నుండి రూ. 150 వరకు, రంజాన్ ధర రూ. 150 నుంచి రూ170 వరకు ప్రాధమికంగా ఖర్చులు అవుతాయి. వాతావరణం సానుకూలంగా ఉంటే ఎటువంటి ఇబ్బంధులు ఉండవు. గానీ వాతావరణం అనుకూలించకపోతే మాత్రం చేసిన మట్టి కుండలు మరలా మట్టిలా ముద్ద అవుతాయి. దీంతో భారీగా కుమ్మర్లు నష్టపోతారు.

**-ఆధరణ కరువు**

కష్టపడి తయారు చేసిన మట్టి కుండను చాలా చులకన భావంతో ప్రజలు చూస్తుంటారు. కుమ్మరులను ఆధరించడానికి ఏమాత్రం మొగ్గుచూపరు. ఎందుకంటే కల్మషంలేని మట్టిని నమ్ముకొని, కల్మషంలేని మాటలతో కుమ్మరులు జీవిస్తారు గనుక.కుండ తయారైన తర్వాత రేటు చెబితే వామ్మో అంత ఎక్కువునా...? కొడితే పగిలే పోతుంది గా..? అంటూ హేళన చేస్తారు. నిజమే గాని ఆ కుండ తయారీ వెనుక ఆ కుటుంభం పడ్డ కష్టం ఎవరైనా అలోచిస్తారా..? పట్టణాల్లో మరింతగా చులకన చేస్తారు. నాగరికత ప్రపంచంలో పాత్రలు వివిధ రకాల వస్తువులు ,స్టీలు, ప్లాస్టిక్, రాగి వంటి ద్వారా ప్రజలకు చేరువ కావడంతో కుమ్మరి కుండలకు ఆధరణ కరువైంది.

**-ఈ తరం వాళ్ళకి కుండల తయారీ తెలియదుః రాముడు**

ఈ తరం కుమ్మరులకు కుండలు ఎలా తయారు చేయాలో తెలియదు.దాదాపుగా 50 సంవత్సరాల నుండి కుండలు తయారు చేస్తున్నాము. కానీ ఏ ప్రభుత్వం కూడా ఆదు కోలేదు. కుమ్మరి వృతి మా తరంతోనే అంతరించి పోతుందనే భయం ఉంది. నేటి యువతరం కుండల తయారీ పట్ల శ్రద్ద చూపడంలేదు. అధరణ లేక పోవడం వల్లనే ఇబ్బంధులు పడుతున్నాము.

**-శ్రమ వృధా అవుతోంది.. తిరుమల సైదులు,చలకుర్తి**

నేను గత 30 సంవత్సరాలుగా కుమ్మరి వృత్తి చేస్తున్నాను. చేసి చేసి వయస్సు దాటిపోతుంది. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మా కుండల ధరలు పెరగడం లేదు. దీంతో మా శ్రమ అంతా వృధా అవుతోంది. ఒక్క కుండ తయారు చేయాంటే దాదాపుగా మూడు రోజుల సమయం పడుతోంది. ఈ పని తప్ప వేరే పని రాదు. దీనికి సరైన ఆధరణ గుర్తింపు లేదు. దాంతో మా బ్రతుకులు భారంగా మారాయి.

**-కుమ్మరులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి-తిరుమల కిరణ్ కుమార్,చలకుర్తి**

ఎన్ని ప్రభుత్వాలు మారినా కుమ్మరులకు సరైన గుర్తింపు లేదు. కుమ్మరి వృత్తి చేస్తున్న వారికి ప్రభుత్వం అండగా ఉండి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. మట్టి సేకరణకు, కుండలు కాల్చడానికి షెడ్లు, ఏర్పాటు చేసి తయారు చేసిన కుండలనం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్థికంగా చేయూత అందించాలి. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు, ఆధునిక పనిముట్లు అందించాలి.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి.

### విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న వనం రాజు.

ఆలేరు, మార్చి 30, (ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా ఇటీవల బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం 2020 వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)35వ మహాసభలు అందులో నాగరాజు అధ్యక్షతన శనివారం ఆలేరు పట్టణంలోని విఆర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానంపై మాట్లాడుతూ గత బీజేపీ సర్కార్ ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానంతో దేశ విద్యార్థుల మేధస్సు కార్పొరేట్లకు తాకట్టు పెట్టి ప్రయత్నంలో భాగంగా ఈ విధానాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానంతో విద్యార్థులలో హతతత్వ భావజాలాన్ని నింపడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. విద్యాసంస్థలలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి తరగతి గదులను




వేదికలుగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో పేద విద్యార్థుల మేధస్సును భాగస్వామ్యం చేయవలసింది పోయి విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసే విధంగా, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ లక్ష్యాలను చేరే విధంగా విద్యా విధానాన్ని ఏర్పాటు చేయవలసింది పోయి కిష్టానుసారంగా విద్యా విధానాన్ని అమలు చేయడం భావ్యం కాదన్నారు. ఈ మహాసభలకు పలు గ్రామాలకు చెందిన కళాశాల విద్యార్థులు ప్రతినిధులుగా హాజరయ్యారు. ఈ మహాసభల కార్యక్రమంలో కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చెన్న రాజేష్, ఎస్ఎఫ్ఐ సభ్యులు కంతి విక్రం, సాయిని కళ్యాణ్, గంధ మల్ల భువన్, కాముని ప్రణయ్, పుట్టల ప్రదీప్, కుల్ల సాయి చరణ్, అజయ్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30(ప్రజాజ్యోతి): సూర్యాపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో మృత్యుంజయుడు,సజీవుడు పునరుత్థానుడు,ఏసుక్రీస్తు యొక్క శుభ సందేశాన్ని పట్టణంలో ప్రచురించడానికి,ప్రకటించడానికి రన్ ఫర్ జీసస్ అనే ప్రత్యేక కార్యక్రమం




నిర్వహించడం జరిగిందని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి,సారధ్యంలో పట్టణంలో ఉన్న సంఘములు,సంఘ కాపరులు,విశ్వాసుల,సహవాసం,సహకారంతో నిర్వహిస్తున్నామని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి రెవరెండ్ డా.ఎం.ప్రభుదాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చైర్మన్ మామిడి శ్యామ్సన్,జిల్లా ఎలక్షన్ చైర్మన్ జాకబ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు,పట్టణ సలహాదారుడు జోహార్ పాల్,పట్టణ అధ్యక్షుడు జలగం దేవిడ్ రాజ్,మత్తయి,సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సంఘ పెద్దలు,కార్యవర్గ సభ్యులు,విశ్వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి మార్చి 30 (ప్రజా జ్యోతి) తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వి తుంగతుర్తి మండల అధ్యక్షులు రచ్చ నవీన్-భావన వివాహం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం



జరిగిన శుభకార్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరినీ కలిసి శుభాకాంక్షలు అందించారు. వారి వెంటా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు ఎస్ ఏ రజాక్, మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,గుండ గాని రాములు గౌడ్, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, గోపగాని రమేష్, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన హరీష్ యాదవ్,మల్లెపాక రవి కుమార్, వెంకటేష్, పుల్లూరు పరుశురాములు,స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నేడు వెలుగుపల్లిలో ఎండిన పంట పొలాలను పరిశీలించనున్న మాజీ సీఎం కేసీఆర్

తుంగతుర్తి మార్చి 30 (ప్రజా జ్యోతి) తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ శివారులోని 365 జాతీయ రహదారి పక్కన ఎండిపోయిన పంట పొలాలను బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ నేడు (ఆదివారం) ఉదయం 10 గంటలకు పరిశీలించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన



విలేకరులతో మాట్లాడుతూ..తుంగతుర్తి నియోజకవర్గంలోని రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాక నాణ్యమైన కరెంటు అందక ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్నలను తెలంగాణ జాతిపిత బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని అట్టి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

తుంగతుర్తి మార్చి 30 (ప్రజా జ్యోతి) ఈనెల (మార్చి) 18 న ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం సాంఘిక శాస్త్రం పేపర్ తో ప్రశాంతంగా ముగిశాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాశారని మండల విద్యాధికారి బోయిన లింగయ్య తెలిపారు.పరీక్షలు ముగియడంతో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ సందడి చేశారు. మరోపక్క పరీక్షలు ముగియడంతో రెసిడెన్షియల్ పాఠశాలల వద్ద తల్లిదండ్రులు పిల్లలను తమ గ్రామాలకు తీసుకువెళ్లడానికి వచ్చారు. ఇన్ని సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలని దీవించి విద్యార్థులను తమ తల్లిదండ్రులకు అప్పచెప్పారు. పిల్లలు తమ సామాగ్రి సర్దుకుని ఆరు సంవత్సరాలు ఆ పాఠశాలతో ,ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పెనవేసుకుంటూ భావోద్వేగానికి లోనై వీడలేమంటూ.. వీడిపోమంటూ... వెళ్ళిపోతున్నామని స్వగ్రామాలకు పయనమయ్యారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాగిరెడ్డిపేట మార్చి 30(ప్రజా జ్యోతి)** మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు వదలపర్తి ,వాడీ గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రైతులతో కలిసి ప్రారంభించినట్లు సీఈవోపవన్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ కు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా దళారులు, మధ్యావర్థుల ప్రమేయం లేకుండా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది యాదాగౌడ్, నర్సింలు, దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 30.** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి పై అవిశ్వాసం నెగ్గింది. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్ పర్సన్ పై పెట్టిన అవిశ్వాసం పై కౌన్సిలర్లతో అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. 49 మంది సభ్యులు ఉన్న కౌన్సిల్లో అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యులు అవసరం ఉంది. 37 మంది సభ్యులు హాజరై తమ మద్దతును తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కు చెందిన పదిమంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మున్సిపల్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశం నిర్వహించారు. 37 మంది సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి కి వ్యతిరేకంగా చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో అధికారులు అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల హామీలను త్వరగా నెరవేర్చాలి

– గత ప్రభుత్వం వలె అంకెలగారడీలు చేయొద్దు

– ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాలవత్ జబ్బర్ నాయక్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 30.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జబ్బార్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసి ప్రజల ఆశలను నెరవేర్చాలని అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అంతేతప్ప గత ప్రభుత్వం వలె అంకెల గారడీలు చేయవద్దని అన్నారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండు లక్షల 75 వేల891 కోట్ల రూపాయల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనపై కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసే విధంగా బడ్జెట్ కేటాయించినందుకు సంతోషమే అయినప్పటికీ ఆచరణ త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కుంటి సాకులతో లబ్ధిదారులను అనర్హులుగా చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఇచ్చినట్లుగా అమలు చేయాలన్నారు. రాష్ట్రానికి తలమానికమైన వ్యవసాయ రంగానికి 19వేల కోట్ల రూపాయలే కాకుండా కనీసం 20% నిధులను కేటాయించాల్సిందన్నారు. అలాగే అభివృద్ధిలో వెనుకబడిన దళిత గిరిజన బీసీ మైనారిటీలను ముందుకు నడిపించేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే నిరుద్యోగులకు భృతి కల్పించేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం రైతుల పంటల ధరల నియంత్రణ కోసం బడ్జెట్ కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. ఏది ఏమైనా బడ్జెట్ ఆచరణలో అమలు అయ్యే విధంగా పేదలకు న్యాయం జరిగే విధంగా ఆశలు నెరవేరే విధంగా ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మైపాల్. సుజాత. సదానందం.ఫయాజ్. అరుణ్. తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలి



**ఎల్లారెడ్డి మార్చి- 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ యూనివర్సిటీలో ఎగ్జామినేషన్స్ బ్రాంచ్ నుండి మెమోలు జారీ చేయడానికి పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలిని కోరుతూ ఎల్లారెడ్డి మండల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విలేకర్ల సమావేశం ఏబీవీపీ కళాశాల అధ్యక్షుడు జశ్వ మాట్లాడుతూ యునివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ నుండి వెలువరించే సర్టిఫికెట్ల ఫీజులను పెంచడానికి ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని, తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇప్పటికే స్కాలర్ షిప్ రాక, మెస్ బిల్లుల రాక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం సొంత డబ్బులు కట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలాంటి సమయంలో యూనివర్సిటీలో కాన్వోకేషన్ ఫీజును 700 నుంచి 3500 చెల్లిస్తున్నారని అది చాలా బాధాకరం ,అలాగే ట్రాన్స్ స్క్రిప్ట్ ల ఫీజు కూడా 100 నుండి 200 పెంచడానికి ఏబీవీపీ ఖండిస్తుందని అన్నారు.అలాగే మిగతా సర్టిఫికెట్ల పెంచడానికి కూడా విద్యార్థులకు భారం మోపడమే కాబట్టి వీసీ రిజిస్ట్రార్ లుపెంచిన ఫీజుల సర్కులర్ ని వెంటనే తగ్గించాలి లేకపోతే తగ్గించే వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో, మురళి, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు

# జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ గుడిలో ప్రత్యేక పూజలు





**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 30** మండల కేంద్రంలోని వెంకటపూర్ గ్రామంలో గల జగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ గుడిలో ఆలయ కమిటీ చైర్మన్ బధ్యానాయక్ అధ్యక్షతన బాపు సింగ్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులు సత్మార్గంలో నడవాలని రామారావు మహారాజ్ ఎంతో కృషి చేశారని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భోగ్ బండార్ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, గిరిజన నాయకులు, మధుర నాయకులు తాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు పుస్తె మట్టెలు అందజేత



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 30.** మండలం గజ్య నాయక్ తండ చౌరస్తాలో నిరుపేద కుటుంబానికి చెందిన మిట్టపల్లి శోభ సదానందం కూతురు అనూష వివాహానికి శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముత్యాల నరసింహారెడ్డి పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు ఇచ్చినటువంటి నరసింహారెడ్డి కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసచారి, లీల, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు



**నాగిరెడ్డిపేట మార్చి 30(ప్రజా జ్యోతి)** మండలంలో పదో తరగతి పరీక్షలు శనివారం తో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన పరీక్షలు శనివారం 30 న జరిగిన సాంఘికశాస్త్రం పరీక్షతో పూర్తయ్యాయి. విద్యాధికారుల ఆదేశాలతో మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి 399 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావలసిన ఉండగా ఒక్క విదార్థి మాత్రమే ఏ ఒక్క పరీక్షకు హాజరు కాలేదని మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు శనివారంతో విజయవంతంగా ముగిసాయి. చివరి రోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్షకు హాజరయ్యారు. మండలంలో రెండు సెంటర్లలో కలిపి 398 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చారు.హస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు ఇంటిబాట పట్టారు. తల్లిదండ్రుల వద్ద తమ సంతోషాన్ని వెల్లబుచ్చారు.

# 14 రోజుల చిన్నారికి బి నెగిటివ్ ప్లేట్ లెట్స్ అందజేత

– రక్తదాతకు అభినందన

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 30.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో 15 రోజుల చిన్నారికి అత్యవసరంగా బి నెగిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ వారికి కావలసిన బి నెగిటివ్ రక్తదాత దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న దేవునిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నెగిటివ్ గ్రూపులకు సంబంధించిన రక్తం దొరకడమే చాలా కష్టమని,అలాంటిది ప్లేట్ లెట్స్ ఇవ్వడానికి ముందుకు రావడం చాలా అభినందనీయం అన్నారు,పదివేల మందిలో 100 మందికి మాత్రమే ప్లేట్ లెట్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు.రక్తదాత వెంకటేష్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెబిఎస్ రక్తనిధి కేంద్రం టెక్నీషియన్లు జీవన్ సంపత్ వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.

# బైక్ దొంగల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు





**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 30** బైక్ దొంగలను బీర్కూర్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేస్తుండగా తమను చూసి భయపడుతూ బైక్ పై పారిపోతున్న ఇద్దరినీ వెంబడించి పట్టుకున్నామన్నారు. అనంతరం వారిని విచారించగా బోధన్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఐయాజ్ ఖాన్(36),మహమ్మద్ సమీర్ ఉద్దీన్(18) లు గత కొన్ని నెలలుగా కామారెడ్డి జిల్లాలోని పిట్లం, బాన్సువాడ, బీర్కూర్, సదాశివనగర్, గాంధారి, బిక్కనూర్, నిజామాబాద్ జిల్లాలోనిహా ఆర్మూర్, నిజామాబాద్, కమ్మర్పల్లి, ఇందల్వాయి, సంగారెడ్డి జిల్లాలోని పెద్ద శంకరం పేట, కల్హేర్, ఇతర పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అక్కడక్కడ గ్రామాల్లో ఇండ్ల ముందు పార్కు చేసిన బైక్లను దొంగతనం చేసినట్లు గుర్తించామన్నారు. ఈ బైక్లను అమ్మిన డబ్బులతో జల్సాలకు పాల్పడే వారన్నారు. వీరి వద్ద నుంచి 26బైక్లను స్వాధీనం చేసుకున్నామని ఈ ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# కేసీఆర్ పోటీ చేసిన కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

– కామారెడ్డిలో మనుగడ కోల్పోతున్న బిఆర్ఎస్

– మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాసం

– కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది

– ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వెల్లడి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 30.** కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ పదవిపై అవిశ్వాస తీర్మానం నెగ్గింది.నిట్టు జాహ్నవి పదవిని కోల్పోయారు. కొత్త ఇంఛార్జి చైర్ పర్సన్గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సహకరించారు.49 మంది కౌన్సిలర్లకు గాను 27 మంది అవిశ్వాసానికి మద్దతుగా నిలిచారు. ఇందులో 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు వారు వెళ్లిపోగా బీఆర్ఎస్‌కు 16 మంది ఉన్నారు. బీజేపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి హాజరు కాలేదు. అవిశ్వాసానికి మద్దతుగా చేతులు లేపిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులుఅంతకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు.అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..!**

పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు చేశారని చాలా సార్లు ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయి. సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం వీరి ఆగడాలపై వారి ఆదిష్టానికి ఫిర్యాదు కూడా చేశారు.ఒక దశలో చైర్‌పర్సన్‌ను మార్చాల్సిందేనని పట్టుబట్టారు.ఇకపై కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుంది అని అన్నారు. భూ కబ్జాలు ఇంటి పర్మిషన్లకు లంచాలు లేకుండా అందరికీ ఒకేలా పాలన అందిస్తుంది. గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టారు. అవినీతితో నిండిపోయి బిఆర్ఎస్ పార్టీ కంపు కొడుతుంది.కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ముఖ్యమంత్రితో రేవంత్ రెడ్డి తో సమావేశమై కామారెడ్డి అభివృద్ధికి 50 కోట్ల విడుదల చేయాలని కోరారు. దీనితో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనావృష్టి వల్ల ఆరుసార్లు పంట నష్టపోతే ఒక్కసారి కూడా పంట నష్టపరిహారం అందించలేదు కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదు కెసిఆర్ వేల కోట్ల అవినీతితో మేడిగడ్డ కృంగిపోయింది పంటలకు నీరు అందుతాయి అన్న రైతుల ఆశలు సన్నగిల్లాయి.

**లిక్కర్ కుంభకోణంలో కూతురు కవిత జైలుకెళ్ళింది.?**


భూ కబ్జాలతో సంతోష్ రావు కన్నారావు ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ జైలుకుపోయే రోజులు దగ్గరపడ్డాయి.ఇక వీరు వెళ్లాల్సింది ప్రజల వద్దకు కాదు జైలుకే..?అకాల వర్షాలు, వడగళ్ళు కు పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పినం రైతులు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అండగా నిలబడ్డం రాష్ట్రం మొత్తంలో నష్టం జరిగిన నివేదిక అందింది త్వరలో రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని..!**

పునరుద్ధరించింది రైతుల పంట బీమా రుసుము కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేస్తుంది అందులో భాగంగా ఐదు పథకాలు ఇప్పటికే అమలు చేసింది.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పటాపంచలైన పశ్చిమ దేశాల పసలేని ఆరోపణలు..!

– జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 30.** సోవియట్ యూనియన్ లోనూ మరియు తూర్పు యూరప్ లోనూ సోషలిజం పతనం చెంది ఏకధృవ ప్రపంచం ఏర్పడ్డాక పశ్చిమ దేశాలు కావాలి అని సృష్టించే తప్పుడు ఆరోపణలకు అడ్డు అదుపులు లేకుండా పోతున్నాయి. ఒక రకంగా తాము చెప్పిందే ప్రామాణికం అనే రీతిలో ఆయా పశ్చిమ దేశాలు వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. 'ఉక్రెయిన్ దేశంపై యుద్ధం తర్వాత యూరప్ లోని నాటో దేశాలపై రష్యా దాడి చేస్తుంది' అని ఇటీవల పశ్చిమ దేశాలు పసలేని ఆరోపణలు చేయడం పచ్చి అసత్యాలు మరియు పూర్తిగా అర్థం లేనివి. ఆ రకంగా పసలేని ఆరోపణలు చేయడం ఏమాత్రం సహేతుకం కాదు. అయితే ఆయా పశ్చిమ దేశాలు చేసిన అసత్య ఆరోపణలను రష్యా దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా ఖండించడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. సోవియట్ యూనియన్ 1991 లో విచ్చిన్నమైన తర్వాత అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి తూర్పు వైపుగా ముఖ్యంగా రష్యా వైపుగా విస్తరించింది. అయితే నేడు నాటో కూటమిలోని దేశాలపై దూకుడుగా వ్యవహరించాలి అనే ఆలోచన తమ దేశానికి ఏమాత్రం లేదు. ముఖ్యంగా పోలండ్ మరియు చెక్ రిపబ్లిక్‌లపై రష్యా దాడి చేస్తుంది అనే పశ్చిమ దేశాల వాదనలో నిజం ఎంతమాత్రం లేదు' అని రష్యా దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వివరణ ఇవ్వడంతో వాస్తవ విషయాలు ప్రజలకు బహిర్గతం అయ్యాయి అని చెప్పవచ్చు. అమెరికాతో రష్యా సంబంధాలు ఇంతవరకూ దిగజారలేదు. కాని పొరుగు దేశాల నుంచి రష్యాను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. గత రెండు సంవత్సరాలుగా రష్యాతో వివాదంలో చిక్కుకున్న ఉక్రెయిన్ చాలా నెలలుగా ఎఫ్-16 యుద్ధ విమానాల కొనుగోలుపై చాలా పట్టుదలతో ఉంది. ఎఫ్-16 యుద్ధ విమానాల పైలట్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇది యుద్ధ భూమిలో పరిస్థితిని ఏమాత్రం మార్చదు. ఒకవేళ ఉక్రెయిన్‌కు మద్దతు కోసం అమెరికా సైన్యాన్ని పంపినను మరియు ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇచ్చినను ట్యాంకులు, సాయుధ వాహనాలు మరియు బహుళ రాకెట్ లాంచర్‌లతో సహా ఇతర పరికరాలను నాశనం చేసినట్లే వాటిని కూడా తప్పకుండా కూల్చివేసి నాశనం చేయడం మాత్రం ఖాయం' అని ఈ సందర్భంగా రష్యా దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరించడం గమనార్హం. సామ్రాజ్యవాద అమెరికా ఆజ్యం పోసిన ఈ ఉక్రెయిన్ యుద్ధానికి రష్యా ప్రతిచర్య గానే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది అని చాలా సునిశితంగా గమనించవచ్చు. నిజానికి అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలు మరియు ఆర్థిక సహాయం అందించడం ద్వారా యుద్ధానికి ముగింపు లేకుండా తరచుగా యుద్ధ జ్వాలలు రేకెత్తిస్తూనే ఉంది. అంతిమంగా ఏది ఏమైననూ రష్యా దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్న వ్యాఖ్యలను బట్టి 'రష్యాపై ఆయా పశ్చిమ దేశాలు చేసిన ఆరోపణలు 'పస లేని ఆరోపణలు'గా మిగిలిపోయి పటాపంచలు అయ్యాయి' అని చాలా స్పష్టంగా అవగతమయ్యింది. అందువలన ఇకనైననూ ఆయా పశ్చిమ దేశాలు పస లేని ఆరోపణలు మానుకొని వాస్తవగత అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నిరుపేద కుటుంబానికి పెళ్లికి కావాల్సిన సామాన్ అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 30.** రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మరియు రాష్ట్ర యువనాయకులు గంప శశాంక్ కాచాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద అయినటువంటి నిమ్మరాజు రేఖ పెళ్లికి కావలసిన స్టీల్ మరియు వంట సామాను పూర్తిగా ఇప్పించడం జరిగింది. ఇందుకు గాను తమ కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చేసిన గంప గోవర్ధన్ కి మరియు గంప శశాంక్ కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని రేఖ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# మల్లన్న ఆలయ అభివృద్ధి పనుల్లో అవినీతి

- గత పాలకమండలి నిధుల కుంభకోణం
- దాసారం గుట్ట రోడ్డు కు రూ 4.5 కోట్లు దుర్వినియోగం
- 55 గదుల, క్యూ కాంప్లెక్స్ గుత్తేదార్ నుంచి మాజీ చైర్మన్ కు భారీగా ముడుపులు
- ప్రస్తుత చైర్మన్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి,మార్చి 30, (ప్రజాజ్యోతి):** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద గత పాలకమండలి అధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో భారీ అవినీతి జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బడ్డిపడగ కిష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకమండలి ఆధ్వర్యంలో చేపట్టిన, 55 గదులు, క్యూ కాంప్లెక్స్, దాసారం గుట్టపై కి వేసిన రోడ్డు పనుల్లో భారీ అవినీతి జరిగిందని కాంట్రాక్టర్ నుండి ఆలయమాజీ చైర్మన్ కు భారీగా ముడుపులు ముట్టాయని ఆరోపించారు. పనుల కాంట్రాక్టులకు సంబంధించిన ఫైళ్ల పై ఆలయ ఈవో కు సంతకం చేసే అథారిటీ ఉంటుందని, కానీ అందుకు భిన్నంగా మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అండ దండలతో మాజీ చైర్మన్ అ ఫైళ్ల పై సంతకాలు చేయాలని ఫైళ్లను తన దగ్గర పెట్టుకొని కాంట్రాక్టర్ నుంచి డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు. భక్తులు హుండీల్లో వేసిన కానుకల డిపాజిట్లను అభివృద్ధి పేరుతో విడిపించి గత పాలకమండలి కోట్ల రూపాయలు వృధా చేసిందని మండిపడ్డారు. ఆలయ భూముల నుండి మట్టి తవ్వి దాసారం గుట్టకు పోసి రూ.4.5 కోట్లు మల్లన్న సొమ్ములు పట్ట పగలు కొట్టేసారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ చైర్మన్ చేసిన అవినీతి అక్రమాలను, ప్రస్తుత చైర్మన్ పట్టించుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

గత పాలకమండలి చేపట్టిన అన్ని అభివృద్ధి పనులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కమిటీ సభ్యులు తాజామాజీ సర్పంచ్ తాడురి రవీందర్,మండల నాయకులు తేలు ఇస్తారి,తాడురి మల్లేశం, నిల బిక్షపతి,చింతల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలి



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** రాబోయే ఎంపీ ఎన్నికల్లో విద్య వ్యతిరేక విధానాలను అవలంభించిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్ లు పిలుపునిచ్చారు.. శనివారం రోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మౌళిక సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం(ఎన్ఇపి)-2020 లోపాలపుట్టని, విద్యా కాషాయికరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కేంద్రీకరణ కోసమే నూతన విద్యా విధానమని, ప్రజలందరూ దీనిని తిరస్కరించాలని ఆయన అన్నారు.. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్యా కార్పొరేటికరణ, కాషాయికరణ, కేంద్రీకరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని,విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేస్తూ,రాష్ట్రాల హక్కులను కాలరాసారని మణికంఠ ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం దేశంలోనే సుసంపన్నమైన, వైవిధ్య భరితమైన భిన్నత్వంలో ఏకత్వానికి బదులు విద్యాకాషాయికరణ హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలు వేస్తుందన్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఇలాంటి లోపాల పుట్ట ఉన్న నూతన జాతీయ విద్యా విధానంను ప్రజలందరూ తిరస్కరించాలని అన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక మూడు రాష్ట్రాలు నూతన జాతీయ విద్యా విధానం తిరస్కరిస్తున్నట్లు తీర్మానం చేశాయని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యా విధానం వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీ తీర్మానం చేయాలని ఆయన వారు డిమాండ్ చేశారు.సమావేశ అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గా వేల్పుల ప్రసన్న కుమార్,గర్ల్స్ కన్వీనర్ గా ఆకుల శిరీష ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు,జేరిపోతుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ లు పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాయం

- 400కు పైగా పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని ధీమా
- జహీరాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బీబి పాటిల్



**పెద్ద శంకరంపేట ప్రజా జ్యోతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. పెద్ద శంకరంపేట్ మండల అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో చీలపల్లి మూసాపేట్, జమ్మికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన వందమంది యువకులు గ్రామస్తులు జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బివి పాటిల్ సమక్షంలో బిజెపి పార్టీ లో కి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 పైగా పార్లమెంటు స్థానాలను గెలుచుకొని మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.. బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ... మరోసారి బిజెపిని గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మారుతి రెడ్డి,అధికార ప్రతినిధి సంగప్ప, పత్రి రామకృష్ణ, తాజా మాజీ సర్పంచులు.. నాయకులు సూర్య ప్రకాష్, పుట్టి అశోక్ సుభాష్ నాయక్, భాను, గంగారం, రమేష్, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, బి జె వై ఎం అధ్యక్షుడు కృష్ణ, ఓబీసీ అధ్యక్షుడు అనిల్, ఎస్ టి మోర్చా అధ్యక్షుడు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. చిలపల్లి గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి విట్టల్. ఆధ్వర్యంలో 50 మందికి పైగా యువకులు.. మూసాపేట గ్రామానికి చెందిన గంగారెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా యువకుడు బిజెపిలో చేరారు.

# ఘనంగా నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు



- హాజరైన మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజారెడ్డి
- ఆకట్టుకున్న శకట భ్రమణాల ప్రదర్శన భారీగా తరలివచ్చిన భక్తులు
- నల్ల పోచమ్మ నామ స్మరణతో మారుమోగిర తునికి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 30.** జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం బండ్ల ఊరేగింపు నేత్ర పర్వంగా కొనసాగింది. ఉత్సవాల్లో పాల్గొన్న మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజీరెడ్డి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు . ఆలయ కమిటీ అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

### ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన

తునికి జాతర మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది బండ్ల ఊరేగింపు కార్యక్రమం వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లను దూరాన్ని బట్టి ఆలయ కమిటీ సీరియల్ నిర్వహిస్తారు. అందంగా ముస్తాబు చేసిన బండ్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు వివిధ జిల్లాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి వీటిని తిలకించిన ఆనంద పునీతులు అవుతారు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జాతర ఉత్సవాలు పురస్కరించుకొని ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ పూజారులు శివప్ప, రాజేష్లో నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తమ కోరికలు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ముడుపులు కట్టారు అలాగే గండ దీపం తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన వివిధ దుకాణాలలో మహిళలు చిన్నారులు యువకులు యువతులు వస్తువులు కొనుగోలు చేస్తూ రంగులరాట్నాలు పుష్పక విమానాలు వివిధ చదరంగపు ఆటలను ఆడి సెలవు తీరుతారు.

భక్తుల సౌకర్యం కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు ఆలయ ఈవో మోహన్ రెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు, ఆలయ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సోమన్న గారి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ సాజిద పాష, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ చారి, నారాయణరెడ్డి, రాములు, పర్వతాలు, మహేందర్ నాయక్, బిక్షపతి, లక్ష్మీనారాయణ గౌడ్, సునీత మహేష్ నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా జిల్లా, నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల ,భారీగా తరలివచ్చిన భక్తులు.

## బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ జెడ్పిటిసి

- మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మం ఆధ్వర్యంలో బిజెపిలో భారీగా చేరికలు



**అల్లాదుర్గం మార్చ్ 30 (ప్రజాజ్యోతి):** జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో అల్లాదుర్గం మాజీ జెడ్పిటిసి మమత బ్రహ్మం ఆధ్వర్యంలో సుమారు 200 మంది వివిధ పార్టీ నుండి బిజెపిలో చేరారు. శనివారం అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద బిజెపి కార్యాలయ ప్రారంభోత్సవం బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మంను ఎంపీ బీబీ పాటిల్ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అలాగే అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడు మండలాలకు చెందిన టిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు సుమారు 200 మంది బిజెపి పార్టీలోకి ఎంపీ బీబీ పాటిల్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలను ఆదుకుంటుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అఖండ విజయం సాధిస్తూ వస్తుందని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో మూడోసారి అధికారంలోకి రావడం ఎవరు ఆపలేరన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత నరేంద్ర మోడీ అని ప్రజలు పెద్ద మనసుతో బిజెపి పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా గెలిపించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంగప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ముత్తిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా నాయకులు అందోల్ కో కన్వీనర్ కాల రాములు, జిల్లా నాయకులు బ్రహ్మం, రవిశంకర్, బసవరాజ్ పటేల్, అరవింద్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, నాయకులు శంకరయ్య, మారుతి, రవి, తదితరులు ఉన్నారు.

## వంజరి సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట గ్రామపంచాయతీకి చెందిన మంచి నీటి సరఫరా చేసే వాటర్ మెన్ వంజరి సత్తయ్య విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించడం జరిగింది,శుక్రవారం వారి కుటుంబసభ్యులను కలిసి, ఓదార్చి మనోధైర్యాన్ని చెప్పిన, కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి సొంత నిధుల నుండి 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందిచడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య,వరల గణేష్,గౌరీ శంకర్,నాగభూష ణం,కృష్ణ, ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారిపు రాజు గౌడ్,నారాయణ, అరుణ్, సోను, తదితరులు ఉన్నారు.

## పెద్ద శంకరం పేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని కొలపల్లి ఓల్డ్ టోల్ ప్లాజా 161 జాతీయ రహదారిపై రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు. 161 జాతీయ రహదారి మహారాష్ట్ర కర్ణాటక నుండి వస్తున్న వాహనాలను వారి ధ్రువపత్రాలను పరిశీలించినట్లు 50వేల రూపాయల కంటే నగదు తీసుకెళ్లా రాదని ఎస్ఐ శంకర్ సూచించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ వాహనాన్ని హైదరాబాద్ వెళ్తుండగా తనిఖీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలి

- ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతి

**జహీరాబాద్, మార్చ్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో శనివారం ఈ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.... పార్టీ సభలు సమావేశాలు ర్యాలీలకు వివిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో హాయ్ రా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## అంకిత భావంతో విధులు నిర్వర్థించామన్నదే ముఖ్యం

- ఉద్యోగులకు బదిలీలు పదవి విరమణ సహజం
- గోవింద్ రెడ్డి పదవి విరమణ ఆత్మీయ సభలో
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

**ప్రతినిధి మెదక్ సంగారెడ్డి ప్రజాజ్యోతి :** ఉద్యోగులకు వృత్తిరీత్యా బదిలీలు పదవి విరమణ సహజమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వెంకట్ రెడ్డి, ప్రమోద్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన బి గోవింద్ రెడ్డి, ఎన్ టి పి ఏ, పదవి విరమణ ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగికి అపాయింట్మెంట్ రోజే తన రిటైర్మెంట్ తేదీ నిర్ణయించబడుతుందని, ఎంతకాలం సర్వీస్ చేశామన్నది ప్రధానం కాదని, చేసిన సర్వీసులో ఏ విధంగా అంకితభావంతో విధి నిర్వహణ నిర్వర్తించామనేది చాలా ముఖ్యమని, ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై అర్హులకు అందించినప్పుడే నిజమైన గౌరవం దక్కుతుందని, అలాంటప్పుడే అధికారులతో ఉద్యోగులతో పాటు ప్రజలతో కూడా మన్ననలు పొందుతామని తెలిపారు. అనంతరం అధికారులతో ఉద్యోగులతో కలిసి గోవింద్ రెడ్డి దంపతులను సన్మానించారు. అంతకుముందు అధికారులు మాట్లాడుతూ పదవి విరమణ గావించిన గోవిందరెడ్డి నీటిపారుదల శాఖకు అందించిన సేవలు అమూల్యమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ మురళీధర్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అమృత రావు, డిప్యూటీ ఎస్ ఈ రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్లు మధుసూదన్ రెడ్డి, భీమ్, రిటైర్డ్ ఈఈ లు రాములు, మల్లయ్య, ఎన్ టి పి ఏ నసీరుల్లా బేగ్, టిఎన్జి ఓ నాయకులు షకీల్, విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్, రాధా, భీమ్, వెంకటేశం, మల్లేశం, చంద్రమౌళి, శ్రీనివాస చారి, భాగ్యలక్ష్మి, జయంతి, సుజాత, బాలేశ్, అనిల్ కుమార్, సుభాష్, హారిక, అశోక్, దత్తు, వెంకట్, శివ, రమేష్, పవన్, యాదయ్య, ప్రేమలత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**రాయపోల్ మార్చి 30 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇప్ప కరుణాకర్ (35) గ్రామంలో ఎలాంటి ఆస్తుపాస్తులు లేకపోవడంతో చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొని బతుకు బండి సాగించాడు. అయితే తెలంగాణ రాష్ట్రం రావాలని కోరుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ 2009లో తెలంగాణ వచ్చేదాకా కాళ్లకు చెప్పులు వేసుకోనని శపథం చేశారు. అన్నట్లుగానే కరుణాకర్ తెలంగాణ వచ్చిన తర్వాతనే చెప్పులు వేసుకొని తిరిగాడు. ఉద్యమస్ఫూర్తి గల కరుణాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతునికి భార్య మమత తో పాటు ఇద్దరు వృద్ధులను తల్లి దండ్రులు ఉన్నారు. కుటుంబ జీవనోపాధి కోసం కరుణాకర్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించాడు. కాగా గత కొన్ని రోజుల నుంచి ఆయన తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రిలో కుటుంబీకులు చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శుక్రవారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కరుణాకర్ మృతి చెందాడు. అందరితో కలగలుపుగా ఉండే కరుణాకర్ మృతి చెందడం పట్ల గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో చందాలు వేసుకొని అంత్యక్రియలు చేయడం తీవ్రంగా కలిసి వేసింది.

### ఉద్యమకారుడు మృతిచెందిన కనికరించిన నాయకులు



తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కరుణాకర్ అనారో గ్యంతో మృతి చెందడంతో నాయకులు మాత్రం ఎవరు కూడా కనికరించలేదు. తెలంగాణ స్వరాష్ట్రంలో కూడా ఆయనకు కూడా న్యాయం జరగలేదు. తెలంగాణ వచ్చేదాకా చెప్పులు వేసు కోను అంటూ తన వంతు ఉద్యమ సహకారాన్ని అందించిన కరుణాకర్కు ఏ పార్టీ నాయకులు కూడా ఆదరించలేదు. ఇప్పటికైనా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అన్ని గ్రామాలలో బోర్ వెల్స్ చేతి పంపులు పరిశీలించి మరమ్మతులు చేయించాలి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 30(ప్రజా జ్యోతి): జిల్లా లోని అన్ని గ్రామాలకు మంచినీటి సమస్య లేకుండా, బోర్ వెల్స్, చేతి పంపు ల పనితీరు ను పరిశీలించి, పనిచేయని వాటికీ మరమ్మ త్తు లు చేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.



శనివారం సాయంత్రం జిల్లాలో మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించిన, నిర్దేశించిన గడువులోపు మరమ్మతులు చేపట్టని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా త్రాగు నీటిని అందించేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా మండలం వారీగా వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఇప్పటి వరకు ఎన్ని రిపేర్ పనులు పూర్తి చేశారు, ఇంకా చేయాల్సినవి ఎన్ని, ఇప్పటికే మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

నవాబు పేట్ మార్చి 30 (ప్రజా జ్యోతి) నవాబు పేట్ మండల కేంద్రంలో శనివారంతో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూసామని ఆయన తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో మాత్రం ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ఆయన తెలిపారు.



## రైల్వే గేటు వద్ద పేరుకుపోయిన చెత్త చెదారం.

– మట్టితోచెత్త తో పేరుకుపోయిన మురుగు కాలువ.

నవాబుపేట్ మార్చి 30 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గొల్లగూడ రైల్వే గేట్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయిన ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని మాటల వరకే పరిమితం అవుతున్నాయి కానీ మరి పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం



వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న మురుగు కాలువ ఉన్న ప్రదేశాలలో ఎలాంటి పరిశుభ్రతకు నోచుకోవడం లేదంటున్నారు. మురుగు కాలువలలో చెత్తాచెదారంతోపాటు మట్టి కూడా నిండడం జరిగిందన్నారు. ఈ చెత్త పై అధికారులు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి చెత్తను చెత్త బండి లోనే వేసేలా ప్రయత్నించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మరి గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న సందర్భంలో ఈ యొక్క మురుగునీరును కూడా దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు పేరుకుపోవడం వల్ల చెత్తచెదారం ఉండటం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని తెలుపుతారు ,కానీ అనారోగ్య సమస్యలు రాకుండా మొదటగాని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామ పరిసరాలు పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సభ్యత్వం పొందిన రైతులకు స్వల్పకాలికి రుణాలు ఇస్తాం

- బంగారం రుణాలపై కోటి 40 లక్షల ఆదాయం
- రైతులపై రూ 16 లక్షలు దీర్ఘ కాలికి రుణాలు బకాయి
- వార్షిక రూ 1 కోటికి పైన ఆదాయం

తాండూర్ మార్చి 30 ప్రజా జ్యోతి: వచ్చే ఖరీఫ్ సీజన్ లో ఎల్మేకన్య సహకార సంఘంలో సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు స్వల్పకలిక రుణాలు అందిస్తామని సొసైటీ చైర్మన్ రవి గౌడ్ వెల్లడించారు. శనివారం రోజు ఎల్మకన్న ప్రాథమిక సహకార సంఘం సాదరణ సర్వసభ్య సమావేశం సీఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో సొసైటీ చైర్మన్ రవి గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘాన్ని రైతులు, సంఘం డైరెక్టర్లు అధికారుల సహకారంతో లాభన దిశలో ఉందన్నారు. సొసైటీని మరింత లాభాల దిశలో తీసుకెళ్లడంతో పాటు రైతులకు సకాలంలో స్వల్పకలిగా రుణాలు సైతం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, డైరెక్టర్లు వెంకటరామిరెడ్డి, నర్సిములు, అమృత గౌడ్ రాఘవేందర్ హనుమంత్ రెడ్డి పార్వతమ్మ, అనంతమ్మ, సిద్దయ్య స్వామి, వడ్ల బుచ్చన్న, ఫన్నీ బై తదితరులు ఉన్నారు.



## ఏప్రిల్ 2, 3 ,4 తేదీలలో పిఓ,పిఓ లకు ఎంపీ ఎన్నికలపై శిక్షణ

– జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 30(ప్రజా జ్యోతి): ఏప్రిల్ 2, 3, 4 తేదీలలో పిఓ, ఏపీఓ లకు పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పై శిక్షణ ఇవ్వ నున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపా రు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని చేపట్టాల్సిన అంశాలపై జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాదు నుండి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం, ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో తో పాటు ఇతర అధికారులకు శిక్షణ ఇవ్వడంపై సీఇఓ పలు సూచనలు సలహాలు అందించారు. సీఈఓ తోపాటు అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్ లు ఉన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులతో మాట్లాడుతూ... సాధారణ పార్లమెంటరీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ద్వారా మొదటి దఫా శిక్షణకు 1257 మంది



పిఓలు, 1257 మంది ఏపీవోలు, 2515 మంది ఓపిఓలను ఎంపిక చేయడం జరిగిందని జరిగిందని తెలుపుతూ.. ఇందులో మొదటి విడతగా 1257 మంది పిఓ లు, 1257 మంది ఏపీఓ లకు ఏప్రిల్ 2, 3, 4 తేదీలలో శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఏప్రిల్ 1 లోగా ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్



సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, తాండూర్ , వికారాబాద్ ఆర్డీవోలు శ్రీనివాసరావు, వాసు చంద్ర, డిఈఓ రేణుకా దేవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

### 2వేల 600 లీటర్ల సారాయి ధ్వంసం

### కాగ్న నది పరివాహక ప్రాంతాలలో ప్రత్యేక బృందాల తనిఖీలు

### 41 కేసుల్లో 19మందిని అరెస్టు

### వివరాలు వెల్లడించిన తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్

తాండూరు మార్చి 30 ప్రజా జ్యోతి : తాండూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నాటు సారా తయారి స్థావరాలపై తాండూర్ ఎక్సైజ్ పోలీసులు ముకుమ్మడి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్



సీఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తయారీ స్థావరాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఇటీవల జరిపిన పలు దాడులతో పాటు శనివారం జరిగిన దాడులలో 41 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అందులో 19 మందిని అరెస్టు చేయగా 18 మందిని బైండోవర్ చేసినట్లు తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా డిప్యూటి కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఏఈఎస్ ఎన్ ఫోర్స్ మెంట్, ఆదేశాల మేరకు జిల్లా అధికారుల నేతృత్వంలో పెద్దేముల్ మండలం నీలిగడ్డ తండా, మదనంతాపూర్ తాండాలలో దాడులు నిర్వహించి నాటు ఇస్తారా తయారీకి ఉపయోగించే బెల్లం నాటు సారాను ధ్వంసం చేశామని చెప్పారు.
ఇట్టి దాడులలో సుమారు 2వేల 600 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేయడంతో పాటు 12 కేజీల నిల్వ ఉంచిన నల్లబెల్లంను స్వాదీనం చేసుకున్నమన్నారు. ఇందులో 10 కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఇదివరకు కూడ నియోజకవర్గంలోని తాండూరు, పెద్దేముల్ , బషీరాబాద్ సరిహద్దు ప్రాంతాలైన కర్ణాటక పరిసర ప్రాంతాల్లోని తాండాలతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు.



ముఖ్యంగా ఓమ్లానాయక్ తాండా, రాంసింగ్ తాండా, పాషపూర్ తాండా, బాయిమీది తాండా తదితర తాండాలలో దాడులు నిర్వహించి దాదాపు 600లీటర్ల బెల్లం పాకంతో పాటు , 4 లీటర్ల నాటు సారా స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటు సారా తయారు చేస్తున్న వారిలో సుభాష్, రాథోడ్ గోపాల్ లను అరెస్టు చేసమన్నారు. అదేవిధంగా పలువురు నాటు సారా తయారిదారులను బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా గుడుండా తయారి దారులకు నల్ల బెల్లం సరఫరా చేస్తున్న తాండూరు పట్టణానికి చెందిన హరికృష్ణ అనే వ్యక్తిపై కేసు సమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.
ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారు చేస్తే లేదా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కేసులు నమోదైన వ్యక్తులు నాటు సారా తయారు చేస్తే అట్టి వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.

## బీజేపీపై ప్రజలలో సానుకూల ధోరణి

ప్రజా ఆశీర్వాద యాత్రలో కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి30 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలలో సానుకూల ధోరణి వ్యక్తమవుతుందని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.ప్రజా ఆశీర్వాద యాత్ర శనివారం దోమ మండలంలోని పాలేపల్లి గ్రామంలో



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓటేసిన వారు ఇప్పుడు బీజేపీకి ఓటేయడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల విశ్వాసానికి ప్రతీక అన్నారు.ప్రస్తుత కాలంలో బలమైన నాయకత్వం అవసరమన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు.నరేంద్ర మోడీ ప్రతినిధిగా పోటీ చేస్తున్న తనకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు కోట్లు అప్పులు చేసిందన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలు పక్కన పెట్టాలన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్య, వైద్యంపై దృష్టి సారించాలన్నారు.రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చాలన్నారు. పరిశుభ్రమైన తాగినీటిని అందించాలన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ పేరు చెప్పుకుంటుందని చెప్పారు.ఇది సొమ్మొకరిది సోకొకరిదిలా ఉందన్నారు.ఆరు గ్యారంటీలు ఆరు మోసాలన్నారు.ఇప్పటివరకు ఏ గ్యారంటీ కూడా సరిగా అమలు కాలేదన్నారు. వైద్య రంగం వెనకబడి ఉందన్నారు.చాలా మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని చెప్పారు.ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు.దీంతో ప్రజలు సతమతం అవుతున్నారని తెలిపారు.ఇకనైనా అడ్మినిస్ట్రేషన్ పై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## కమనీయం రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

- కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- తిరుమలేశుని గుట్ట అభివృద్ధికి అన్ని విధాల కృషి

యాచారం, మార్చి 30 (ప్రజాజ్యోతి): ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. స్థానిక మండల కేంద్రంలో శనివారం తిరుమలేశుని గుట్టపై ఆలయ కమిటీ నిర్వాహకుల ఆద్వర్యంలో అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ రమణీయంగా కమనీయంగా అంగరంగ వైభవంగా కొనసాగిన కళ్యాణ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. పాల్గొన్న ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ఇక్కడి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. తిరుమలేశుని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తిరుమలేశుని గుట్టపై పెద్ద ఎత్తున స్వామివారి కల్యాణం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.
ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో మరో రెండు గ్యారెంటీలు మిగిలి ఉన్నాయని పథకాల అమలులో ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం వాటిని కూడా అమలు చేయనుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు వాటి లబ్ది పొందేలా చూడడమే ప్రభుత్వం



లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ఉప్పల భాస్కర్ గుప్తా, వరికుప్పల సుధాకర్, నాయిని సుదర్శన్ రెడ్డి, అమృత సాగర్, మాజీ సర్పంచ్ దూస రమేష్, నెర్రే శ్రీశైలం, ఆలయ నిర్వాహకులు రెడ్డి వెంకట్ రెడ్డి, పూజారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టినాడు రైల్వే లైను తొలగించిన సదరు కాంట్రాక్టర్

- రెండు కోట్ల 50 లక్షల బకాయి చెల్లించలేదంటూ కంపెనీ యాజమాన్యంపై ఆరోపణలు
- జేసిబితో రైలు పట్టాల తొలగింపు

తాండూర్ మార్చి 30 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం కోట బాస్పల్లి గ్రామ శివారులో. నుంచి నిర్మించిన చెట్టినాడు సిమెంట్ కర్మాగారం నాకు ఏర్పాటు చేసిన రైల్వే లైను నిర్మించిన సదర్ కాంట్రాక్టర్ ప్రసాద్ కు రావలసిన రెండు కోట్ల 50 లక్షల డబ్బులు రావాల్సి ఉండగా సమ్మతిత యాజమాన్యం



పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కంపెనీ యాజమాన్యం స్పందించకపోవడంతో శనివారం రోజు రైల్వే లైన్ పట్టీలను జెసిపి సహాయంతో తొలగించారు. సుమారు 300 మీటర్ల పొడవునా నిర్మించిన రైల్వే లైన్ పట్టీలను తొలగించామని సదరు కాంట్రాక్టర్ వెల్లడించారు. తనకు రావలసిన రూపాయలు రెండు కోట్ల 50 లక్షల రూపాయలను వెంటనే చెల్లించలేదంటూ కంపెనీ యాజమాన్యంపై ఆరోపణలు చేశారు. అదేవిధంగా మరికొంతమంది రైతులకు సైతం నష్టపరిహారం అందలేదని రైతులు సైతం చెపుతున్నారు.

## సొల్యూషన్స్ లిమిటెడ్తో భాగస్వామ్యం చేసుకున్న ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

శేరిలింగంపల్లి,మార్చి30 (ప్రజాజ్యోతి): ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఉజ్జీవన్ ప్రముఖ సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన వీఫిన్ సొల్యూషన్స్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ భాగస్వామ్యం ఎం ఎస్ ఎం ఈ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ భాగస్వామ్యం ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి ని వీఫిన్ ప్లాట్ఫారమ్ని ఉపయోగించుకునేలా చేస్తుంది, ఇది సప్లై చైన్ ఫైనాన్సింగ్ కోసం పూర్తి పరిష్కారాలను అందిస్తుంది. ఇది సరఫరాదారు,విక్రేత ఆన్బోర్డింగ్, లోన్ ఆరిజినేషన్ సొల్యూషన్ ఉపయోగించి క్రెడిట్ అండర్రైటింగ్, లోన్ మేనేజ్మెంట్ సొల్యూషన్ ద్వారా లావాదేవీ నిర్వహణ, అపరాధ నిర్వహణ పరిష్కారం ద్వారా నిర్వహించబడే సేకరణలను కలిగి ఉంటుంది. అదనంగా, వీఫిన్ యొక్క రిపోర్టింగ్ %ఁ% బిజినెస్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్ సప్లై చైన్ ఫైనాన్స్ ఆఫర్ల ప్రభావాన్ని మరింత మెరుగుపరచడానికి సమగ్ర విశ్లేషణ సామర్థ్యాలను అందిస్తుంది.రాబోయే సంవత్సరాల్లో దేశంలోని ఎం ఎస్ ఎం ఈ ల సంఖ్య 6.3 కోట్ల నుండి సుమారు 7.5 కోట్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది, ఇది 2.5 %లిలి అంచనా వేసిన సి ఏ ఆర్ జి వద్ద వృద్ధి చెందుతుంది.ఈ క్రెడిట్ గ్యాప్ను పరిష్కరించడానికి సాంకేతికత యొక్క కీలక పాత్రను గుర్తిస్తూ, వీఫిన్తో భాగస్వామ్యం దేశవ్యాప్తంగా ఉన్న ఎం ఎస్ ఎం ఈ లకు ఆర్థిక పరిష్కారాలను విస్తరించే ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి యొక్క లక్ష్యంతో జతకట్టింది. ఈ చొరవ మిస్టర్ రాజా దేబ్నాథ్, మేనేజింగ్ డైరెక్టర్, వీఫిన్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఇలా అన్నారు, వీఫిన్తో వారి ఎస్ సి ఎఫ్ ప్రయాణాన్ని స్వీకరించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మా విస్తరిస్తున్న ఖాతాదారుల జాబితాలో చేరినందుకు మేము సంతోషిస్తున్నాము. ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి ఆర్థిక సంస్థలు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత

కేశంపేట జడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి

పుట్టోనిగూడలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ట వేడుకలు

కొత్తూరు మార్చి 30 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి అని కేశంపేట్ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి పునః ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశంపేట్ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ..దైవ చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో దైవన్నామస్మరణ తగ్గిపోతుందని దాంతో ఒత్తిడి పెరిగి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. దైవభక్తిని అలవర్చుకుంటే మనసుకు ప్రశాంతతతో పాటు ఎలాంటి వ్యాధులు రాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి నవీన్,రమేష్,శివకుమార్, శ్రీనివాస్, విష్ణు, రాజు, నందు లు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గా దగ్గర వసతులు కల్పించాలి

- మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజా జ్యోతి) :** ముస్లింల అతి పెద్ద పండుగ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా పట్టణంలోని మస్జిద్ లతోపాటు.వెంకట్రావ్ పేట్ లోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు వినతి పత్రం అందజేశారు.పండుగ సందర్భంగా మస్జిద్ ల దగ్గర వీధిలైట్లు ఏర్పాటు చేసి, మంచి నీటి వసతి కల్పించాలని, మస్జిద్, ఖబ్రస్థన్ చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలన్నారు. బ్లీచింగ్ ఫినాయిల్ చ ల్లించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఈద్గా అధ్యక్షులు మహమ్మద్ షకీల్, ఈద్గా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాజిద్, మహమ్మద్ యూసుఫ్, బాబు ఖాన్, ముస్లిం మైనార్టీ నాయకుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను శుభాకాంక్షలు తెలిపిన ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ నాయకులు

- నూర్ భాష కార్పొరేషన్ ఏర్పాటుకి మద్దతు
- ముఖ్యమంత్రిని కలిసేందుకు అనుమతి
- ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్



**జమ్మికుంట, మార్చి30(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ లలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియామకమైన డాక్టర్ మహమ్మద్ రియాజ్ పీసీసీ అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటీ మెంబెర్ ను శనివారం జమ్మికుంట మండలానికి చెందిన ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ హైదరాబాద్ లో వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు... ఈ సందర్భంగా మహమ్మద్ అంకూస్ గ్రాంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ ని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు...ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ గ్రంథాలయం చైర్మన్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయినప్పటికీ, ప్రభుత్వం మారినప్పటికి రాష్ట్రంలో దూదేకుల కులస్థులని కేవలం ఓట్లకోసం మాత్రమే గుర్తిస్తున్నారు తప్ప దూదేకుల కులస్థుల అభివృద్ధి కి ఎలాంటి బడ్జెట్ కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికైనా డాక్టర్ మహమ్మద్ రియాజ్ పీసీసీ అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటీ మెంబెర్ గా తమ వంతుగా దుదేకుల నూర్ భాష కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.. దీని కోసమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రత్యేక్షంగా కలిసి దూదేకుల కులసంఘ సమస్యలు విన్నవించడానికి అనుమతి తీసుకోవాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మహమ్మద్ అంకూస్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆల్ బీసీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అమన్, రియాజ్, అన్వర్ పాల్గొన్నారు.

## గల్లీలో ఎవరు ఉన్నా ఢిల్లీలో మాత్రం మోదీనే ఉండాలి

- మంథనిలో ప్రచార కార్యక్రమం నిర్వహించిన గోమాస శ్రీనివాస్
- పెద్దపల్లి పార్లమెంట్‌లో విజయం మాదే
- పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి)** బీజేపీ గెలుపుతో కుటుంబ, రాజరిక పాలనకు చరమ గీతం పడుదామని పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కార్యకర్తల సమావేశంలో అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శుక్రవారం రాత్రి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో పాల్గొని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బీజేపీ పార్టీ ఆఫీస్ రాంరెడ్డి కాంప్లెక్స్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశం మరింతగా అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకి న్యాయం జరగాలంటే బీజేపీ పార్టీ ని గెలిపించాలని, కార్యకర్తలు పట్టుదాలతో కృషి చేస్తే పెద్దపల్లి లో బీజేపీ పార్టీ విజయం ఎవరు ఆపలేరని, కాంగ్రెస్ జూట హామీలు, అవినీతి బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఈసారి 400 సీట్ల తో బీజేపీ పార్టీ సంచలన విజయం సాధిస్తుందని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు లేని బీజేపీ పార్టీని మళ్ళీ ఇంకోసారి అధికారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. గల్లీలో ఎవరు ఉన్న ఢిల్లీలో మాత్రం మోదీనే ఉండాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్,అసెంబ్లీ కన్వీనర్ మల్కామోహన్ రావు ,కో కన్వీనర్ నాంపల్లి రమేష్ , అన్ని మండలల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూరగాయల వ్యర్థాలను ఇష్టానుసారంగా పడవేస్తే చర్యలు

- కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్ మార్చ్ 30( ప్రజా జ్యోతి)** స్థానిక కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు కౌన్సిలర్లతో కలిసి శనివారం పరిశీలించి కూరగాయల వ్యర్థాలను ఇష్టానుసారంగా పారవేరేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మార్కెట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని అదేవిధంగా ఇకపై రోజు చెల్లించే థాయ్ బజార్ రుసుము పది రూపాయలు మాత్రమే చెల్లించాలని వర్తక వ్యాపారులకు తెలియజేశారు. అనంతరం ఎనిమిదో వార్డ్ మార్కండేయ కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులను వార్డ్ కౌన్సిలర్ చింతల సునీత రాజు కలిసి పరిశీలించి డ్రైనేజీ లో సిల్ట్ ను పూర్తిగా తొలగించి ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.చెత్తను ఇంటి పరిసర ప్రాంతాలలో పారవేయకుండా వార్డ్ లోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకి ఇవ్వాలని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్స్ కూకట్ల గోపి రాజన్న చింతల సునీత రాజు కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

తహసిల్దార్ జాహీద్ పాషా



**కాల్వశ్రీరాంపూర్,(ప్రజాజ్యోతి), మార్చి 30:** దళితులు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకొని ముందుకు సాగాలని తహసిల్దార్ జహీద్ పాషాసూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు దళిత వాడల్లో పర్యటించారు వారి బాగోగులు వారి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ఎవరైనా దళితుల పట్ల వివక్ష చూసినట్లయితే చట్టరీత్యా తీవ్ర నేరంగా పరిగణించవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఏవో నాగార్జున ఏ ఈ ఓ రాజుఆర్ ఐఉదయశ్రీ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెద్దాపూర్ మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి) :** మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయాన్ని శనివారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ టిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తన ఎత్తు బంగారం( బెల్లం) ను స్వామి వారికి సమర్పించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలని, సుఖసంతోషాలతో వెలసిల్లేలా చేయాలని మల్లన్న స్వామిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దాపూర్ మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు తరాలుగా వీళ్లేనా..!

- ప్రాంతేతరుల కుటుంబ పాలన ఇంకా పెద్దపల్లి పార్లమెంటులో ఎన్నాళ్లు
- 40 సంవత్సరాలకు పైగా కాక కుటుంబం అధికారంలో ఉండి పెద్దపల్లి పార్లమెంట్‌కు చేసిందేమీ లేదు
- మాదిగ, మాల, నేతకాని మహార్ సమాజానికి ఇదే సరైన సమయం
- స్థానికేతర కాక కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ నుండి తరిమేయాలి
- నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య





**జ్యోతి నగర్ (ప్రజా జ్యోతి), మార్చి 29:** స్థానికేతర గడ్డం వెంకటస్వామి (కాక), వివేక్ వెంకటస్వామి, వినోద్ లు పెద్దపల్లి పార్లమెంట్ లో రాజకీయ దోపిడీ చేసి గత 40 సంవత్సరాలుగా అధికారంలో ఉండి పెద్దపల్లి పార్లమెంటుకు ఇసుమంత అభివృద్ధి చేసిన దాఖలాలు ఏమీ లేవని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నుండి కాకా కుటుంబం ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అధికారం పొంది, ఆ తర్వాత హైదరాబాదులో మకాంవేసి కనీస ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చలేకపోయారని అన్నారు. 40 సంవత్సరాలుగా కాకా కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక దోపిడీ చేస్తూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని స్థానిక ద్మాదిగ, నేతకాని మహర్, మాల సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు కాక వెంకట స్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నాడని, ఒకవేళ గడ్డం వంశీ కృష్ణకు పెద్దపల్లి ఎంపీగా అవకాశమిస్తే భవిష్యత్తులో మాదిగ సామాజిక వర్గానికి, నేతగాని మహర్ సామాజిక వర్గానికి పెద్దపల్లి పార్లమెంట్లో మనుగడే ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ప్రస్తుతం మాదిగ, నేతకాని మహర్ సామాజిక వర్గాలకు జీవన మరణ సమస్య ఉన్నది కాబట్టి ఈ సమయంలో మాదిగ, నేతకాని మహర్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్ తరాలకు అన్యాయం చేసిన వారు అవుతారని తెలిపారు. రాబోయే రోజులు మాదిగలకు నేతకాని మహర్ లకు అత్యంత ముఖ్యమైన రోజులని, మాదిగ, నేతకాని మహర్ ప్రజలు ఆలోచించి వారి యొక్క అభివృద్ధికి నిరోధకులుగా మారుతున్న స్థానికేతర గడ్డం వెంకటస్వామి (కాకా) కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు.

## కొడిమ్యాలలో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

- నిత్యజనగణమనలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు






**కొడిమ్యాల,మార్చి30,(ప్రజాజ్యోతి):** గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని కొడిమ్యాల మండల క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. అనంతరం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ కుమార్ మాట్లాడుతూ మానవాళి పాప విమోచనానికి యేసుక్రీస్తు తన ప్రాణాలను సిలువలో అర్పించిన రోజును గుడ్ ఫ్రైడేగా,తిరిగి మూడో రోజు ఆదివారం సమాదిలో నుండి లేచిన రోజు ఈస్టర్‌గా జరుపుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా అంగడి బజార్ ఆవరణలో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు జరిగే నిత్య జనగణమన లో క్రైస్తవ సభ్యులు పాల్గొని దేశ భక్తిని చాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రీస్తుసైన్యం సభ్యులు, మండల క్రిస్టియన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై రైతుల ధర్నా, రాస్తారోకో

**కథలాపూర్, మార్చి 30(ప్రజాజ్యోతి):** కథలాపూర్ రైతుల పంట పొలాలకు నీళు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని దుంపేట ఎస్సారెస్పీ వరద కెనాల్ పై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట ఎండిపోతుందని, ఎస్సారెస్పీ వరద కెనాల్ లో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదల చేస్తున్నామని చెప్పి నీళ్లు ఇవ్వకపోవడం దారుణమని, నీళ్లు ఇవ్వకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయి నష్టం సంభవించనున్నట్లు, పంటలు ఎండిపోకుండా వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి బరిలో ఇరికిల్ల రాజనర్సయ్య?

- పాత పరిచయాలే పెట్టుబడిగా రంగంలోకి దళిత నేత!



**మంథని, మార్చి 30 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కొన్ని రోజుల నుండి జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులలో ఇద్దరు మాల వర్గానికి సంబంధించిన నేతలు ఉంటే మరొకరు నేతకాని వర్గానికి సంబంధించిన నేత ఉన్నారు. అయితే మరోపక్క టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేశాయని గల్లి నుండి ఢిల్లీ దాకా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే గురువారం నాడు మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఢిల్లీలో మాదిగ నేతలతో ఆందోళన సైతం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఇవ్వగా మరో పక్క బిఆర్ఎస్ పార్టీ నుండి మాల సామాజిక వర్గం నుండి కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇవ్వడం జరిగింది. బిజెపి పార్టీ నుండి మాల సామాజిక ఉపకులమైన నేతకాని కులం నుండి గోమాస శ్రీనివాస్ కు అధిష్టానం టికెట్టు ఇవ్వడం జరిగింది. ఈ మూడు రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఇప్పటికే తీవ్రమైన అసంతృప్తితో మాదిగ సామాజిక వర్గం ఉంది. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నాలుగు లక్షల పైచిలుకు ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు ఈసారి జరిగే ఎన్నికల్లో మాదిగలు ఎవరికి ఓట్లు వేస్తారో అని ఉత్కంఠ నెలకొంది.

**బరిలో బహుజన సమాజ్ పార్టీ నేత**

ఈ క్రమంలో బహుజన సమాజ్ పార్టీ బిఎస్పినుండి రిటైర్డ్ ట్రాన్స్ కో ఏఈ ఇరికిల్ల రాజనర్సయ్య బిఎస్పి పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీగా పోటీ చేయుటకు ఆసక్తి చూపుతున్నారు. రాజ నరసయ్య ప్రస్తుతం బీఎస్పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా వ్యవహరిస్తూ పార్టీని సంస్థగతంగా నిర్మాణం చేస్తున్నారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలను రాజకీయంగా వాడుకొని మోసం చేశాయని అందరూ అనుకుంటుంటే పెద్దపల్లి ఎంపీ టికెట్ ఆశావాహునిగా ఉన్న బిఎస్పీ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన రిటైర్డ్ ట్రాన్స్ కో ఏఈ రాజనర్సయ్య పెద్దపల్లి ఎంపీ బరిలో ఉంటే పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంటుంది. బీఎస్పీ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన రాజనర్సయ్య బరిలో ఉంటే మాదిగల ఓట్లు ఆయనకు అనుకూలంగా వేస్తే మాత్రం ఆయన కూడా గెలుపు బాటలో ఉంటారని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అత్యధిక ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గం నుండి అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రాజ నరసయ్య కు ఎంపి టికెట్ ఇస్తే ఆయన గెలుపు కూడా సునయాసంగా ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇరికిల్ల రాజనర్సయ్య వృత్తిరీత్యా రామగుండం, మంచిర్యాలలో మంథని, బెల్లంపల్లి, పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషనల్ కంపెనీ లిమిటెడ్ ట్రాన్స్ కోలో ఏఈ, ఇన్చార్జి ఏడీఈ గా వివిధ హోదాలలో అధికారిగా విధులు నిర్వహించి రైతులు, ప్రజల మన్ననలు పొందారు. మంథనిలో గత సంవత్సరం రిటైర్మెంట్ అయినారు. రాజనర్సయ్యకు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలతో దళిత సంఘాల నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి. అధికారిగా విధులు నిర్వహిస్తూ మరోపక్క దళిత ఉద్యమాలకు కూడా ఆయన ఎన్నోసార్లు విరాళాలు ఇచ్చి ఉద్యమాలను ప్రోత్సహించారు. గత సంవత్సరం గోదావరిఖనిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా కూడా వ్యవహరించి మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో దళిత సంఘాల నేతలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన ఇరికిల్ల రాజనర్సయ్య దివంగత రామగుండం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి మాతంగి నరసయ్య అల్లుడు కావడం మరో విశేషం. ఏది ఏమైనా ఈసారి మూడు ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ బిఎ స్పి అని ఒకవేళ బిఎస్పి పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంటు ఎంపీగా అవకాశం అధిష్టానం కల్పిస్తే మాదిగ సామాజిక వర్గానికి అండగా ఉంటూ పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో బీఎస్పీ పార్టీ జెండా ఎగరవేస్తానని బహుజనుల రాజ్యాధికారం కేవలం బిఎస్పి పార్టీ తోనే సాధ్యమని ఇరికిల్ల నరసయ్య తెలిపారు. ఒకవేళ బీఎస్పీ పార్టీ అధిష్టానం రామగుండం నియోజకవర్గానికి చెందిన ఇరికిల్ల రాజనర్సయ్య కు టికెట్ ఇస్తే రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంటుందని మాదిగలు ఏకమై బిఎస్పి పార్టీని ఆదరిస్తే గెలుపు బీఎస్పీ ఖాతాలో పడినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

- కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం
- బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత




**జమ్మికుంట,మార్చి 30( ప్రజా జ్యోతి):** బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత పేర్కొన్నారు.జమ్మికుంట పట్టణంలో 15 మంది మహిళలకు 21 రోజులుగా కుట్టు శిక్షణలో మెలుకువలు నేర్పించారు. శనివారం జమ్మికుంటలో జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొనీ దీని ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొంది ఎంతో మందికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ఉత్సాహవంతమైన మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి ఆయా రంగాలలో శిక్షణ ఇచ్చి వెన్ను దన్నుగా నిలుస్తామని ఆమె అన్నారు..జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి ద్వారా కుటుంబ సమస్యలు పరిష్కారం అవుతాయని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జమ్మికుంట బాల వికాస కో ఆర్డనేటర్లు సుమలత, శిరీష, శిక్షకురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ వీడ్కోలు



**గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి)** సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంస్థ ఆర్జీవన్ జీఎం ఘనంగా వీడ్కోలు గోదావరిఖని జిఎం కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సివిల్ క్వాలిటి డిపార్ట్మెంట్ లో పని చేస్తూ పదవి విరమణ పొందుతున్న జే.ఆర్ ఇంజనీరు కు పోట్లురి శ్రీనివాస్ రావు కు పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికను బహుకరించారు. శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు .ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమన్నారు. ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎఐటియుసి ప్రతినిది పద్మ, సిఎంఒఏఐ జనరల్ సెక్రటరి కోలా మల్లేష్, సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

## సెంట్రల్ సిలబస్ కు సిద్ధమైన యాజమాన్యం

ఇల్లందు, మార్చి 30, ప్రజాజ్యోతి :
సింగరేణి పాఠశాలల్లో సెంట్రల్ సిలబస్ కు యాజమాన్యం సిద్ధం కావడం హర్షనీయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల సమయంలో ఏఐటియుసిని గుర్తింపు సంఘంగా గెలిపిస్తే సింగరేణి సంస్థ



నడుపుతున్న పాఠశాలల్లో సీబీఎస్ఈ అనగా సెంట్రల్ సిలబస్ అమలు చేయించడం ద్వారా కార్మికుల పిల్లలకి మెరుగైన విద్య సదుపాయం అందింప చేస్తామని తెలపడం జరిగిందన్నారు. కార్మికుల పిల్లల చదువులకు వెచ్చిస్తున్న రూ. లక్షల ఖర్చును తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఏఐటీయూసీ నేతలు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్ కుమార్ లు యాజమాన్యంతో ఈ విషయంపై చర్చించారన్నారు. ఏఐటీయూసీ ఫలితంగానే సింగరేణిలోని అన్ని పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు చేయడానికి యాజమాన్యం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై యాజమాన్యం కార్మికుల వద్ద నుండి స్టేట్ సిలబస్, సెంట్రల్ సిలబస్ పై అభిప్రాయ సేకరణకు సర్క్యులర్ జారీ చేసిందని పేర్కొన్నారు. కార్మికులు తమ అభిప్రాయాన్ని కార్మికుల కుటుంబాలు, పిల్లలకు ఎంతో ఉపయోగకరమైన సెంట్రల్ సిలబస్ (సీబీఎస్ఈ) విధానాన్ని అమలు చేయాలని తమ అభిప్రాయాన్ని చెప్పాల్సిందిగా ఏఐటియుసి కార్మికులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్ ఎల్ బి టి టైల్స్ అండ్ సానిటరీవేర్ ను ప్రారంభించిన కొత్వాల

పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి :
పాల్వంచ మండల పరిధిలోని పెద్దమ్మగుడి జగన్నాధపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన టైల్స్ అండ్ సానిటరీవేర్ ను డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. శనివారం జగన్నాధపురంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎల్ బి టి టైల్స్ అండ్ సానిటరీవేర్ అధినేతలు బివిఎస్ఎస్ మణికంఠ, బి చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో వ్యాపార సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. వ్యాపారాలు



సరసమైన ధరలకు నాణ్యమైన మెటీరియల్ ను అందించి కస్టమర్ల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ బి టి టైల్స్ అండ్ సానిటరీవేర్ యజమానులు బి వి ఎస్ ఎస్ మణికంఠ, బి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, శివారెడ్డి, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, కోండం పుల్లయ్య, బెల్లంకొండ రామారావు, మాజీ సర్పంచ్ అనిత, నందా నాయక్, బాదర్ల జోషి, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, గంధం నర్సింహారావు, కామాచారి, నరేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందుల పై అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలిబీ గద్దల రమేష్

పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి :
అతి తక్కువ ధరలకు లభించే జనరిక్ మందుల పైనా అవగాహన లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ శనివారం ఓ



ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం దేశవ్యాప్తంగా జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించిందన్నారు. కానీ గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చిందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఉన్నత అధికారులు గ్రామాలలో విస్తృతంగా జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అధికారులు తక్షణమే అవగాహన కార్యక్రమాలు చేపడితే పేద, మధ్య తరగతి ప్రజలు మందులపై పడుతున్న ఖర్చులు తగ్గుతాయన్నారు. తక్కువ ధరలకు అందుబాటులో ఉండే జనరిక్ మందులు కొనుగోలు చేయడం వలన ప్రజలకి ఎంతో లాభం చేకూరుతుందన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రజలకు జనరిక్ మందులంటే తెలియని స్థితిలో ఉన్నారని, వాటిపై తగు రీతిలో ఆర్థిక భారం తగ్గించే జనరిక్ మందులపై జిల్లా అధికారులు అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఆశ, అంగన్వాడి వర్కర్స్ ద్వారా జనరిక్ మందుల గురించి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రతి మండలానికి 10 నుంచి 15 మందులు షాపులు ఏర్పాటు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి జనరిక్ మందులపై అవగాహన తెలిసినప్పుడే పేద మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయని అన్నారు.

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా మిరియాల

ఇల్లందు, మార్చి 30, ప్రజాజ్యోతి:
హైదరాబాద్ జిల్లా 320 హెచ్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ గా ఇల్లందుకు చెందిన మున్నూరుకాపు సంఘ రాష్ట్ర నాయకులు, లయన్



మిరియాల చంద్రమోహన్ ను లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి నియమించారు. లయన్ మిరియాల చంద్రమోహన్ గతంలో లయన్స్ క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్, జిల్లా బెస్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని నియమాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. మిరియాల చంద్రమోహన్ సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని రీజియన్ చైర్ పర్సన్ గా నియమించడం జరిగిందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి...

### ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటుకు కట్టుదిట్టమైన చర్యలు..

### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 30, ప్రజాజ్యోతి :
పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐడిఓసి నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐ టీ డి ఏ పి ఓ ప్రతిక్ జైన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ల ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించు కోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ మే 1 ఒకటి 2 మరియు 3 తేదీలలో జరుగు ప్రెసెండింగ్ అధికారులు మరియు సహాయ ప్రెసెండింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసిందిగా ఏ ఆర్ ఓ



లను ఆదేశించారు. శిక్షణకు హాజరు అయ్యే ప్రెసెండింగ్ అధికారులు , సహాయ ప్రసంగం అధికారులు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని తెలిపారు.జిల్లాలో ప్రతి శిక్షణ కేంద్రానికిఇన్చార్జిగా జిల్లా అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ప్రతి అధికారి వారికి కేటాయించిన కేంద్రాలను తనిఖీ చేసిఅన్ని ఏర్పాట్లును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించేందుకు జిల్లాలో వినియోగించే ప్రతి సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ ఆర్ ఓ లు, ఎలక్షన్ సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్ మరియు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### మత సామరస్యతను కాపాడే బాధ్యత మనది
### ఘనంగా రన్ ఫర్ జీసస్: ఎస్సై షేక్ షాకీర్
### ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్

కల్లూరు మార్చి 30(ప్రజా జ్యోతి):
మతసామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఎస్సై షేక్ షాకీర్,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను



శనివారము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై షేక్ షాకీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఆయన అన్నారు.క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునార్థానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు.ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి,సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రాలలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు.క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్నా క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు.అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ,ఎన్సిసి,టిసిసి సంయుక్తంగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్



కార్యక్రమం ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది.ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎస్ఐ షాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్, ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్,కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి,కె.మహేష్ ,కె.మెషక్,దాసరి నతానియల్,దేవ సహాయం,ఎం.కెనడీ రాజ్,సమర్పన్ పాల్,స్టీవెన్, రాజశేఖర్,సుందర్ రాజు, దాసన్న,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ వద్ద ట్రాఫిక్ జామ్

### వాహనాల రాకపోకలకు ఇబ్బందులు.
### ఆందోళనలో వాహనదారులు,ప్రయాణికులు.

ముదిగొండ మార్చి 30(ప్రజా జ్యోతి)
మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామ సమీపాన మంజునాథ ఫంక్షన్ హాల్,వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద శనివారం ట్రాఫిక్ జామ్ అయింది.దీంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి.కళ్యాణ మండపానికి వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఫంక్షన్కు వచ్చిన వాహనదారులు ప్రధాని రహదారికి అనుకొని వాహనాలు పార్కింగ్ చేయటంతో జగ్గయ్యపేట,వల్లభి,ముదిగొండ, ఖమ్మం వెళ్లే వాహనాల రాకపోకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముదిగొండ-వల్లభి వెళ్లే బిటి రహదారిలో వివేకపురం గ్రామానికి వెళ్లే మూలమలుపు వద్ద నిర్మించిన ఫంక్షన్ హాల్ యజమాని ప్రహరీ గోడ ఆర్అండ్బి రహదారి అనుకొని నిర్మాణం చేయటంతో ఫంక్షన్ జరిగిన ప్రతిసారి వాహనాలు రోడ్డు అనుకోని పార్కింగ్ చేయటంతో ఈరహదారిలో వాహనాలు రాకపోకులకు అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.ఫంక్షన్ హాల్ యజమాని ప్రహరి గోడను ఆర్అండ్బి రహదారిలో నిర్మాణం చేసిన అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ప్రయాణికులు ఆరోపించారు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోలీస్,ఆర్అండ్బి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్స్..

### ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ ..
### కానిస్టేబుల్ ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్ మార్చి 30, ప్రజాజ్యోతి
జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలియజేసారు. ఈ ఏడాది జనవరి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 1674 ఫిర్యాదులను అందుకోవడం జరిగింది.ఇందులో 964



మొబైల్స్ ను కనిపెట్టడం జరింగిందని తెలిపారు. కనిపెట్టిన వాటిలో ఇప్పటివరకు 483 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు.మొబైల్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీసి జి పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడిన పోగొట్టుకున్న వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్ లను పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం త్రీ టౌన్ మరియు మణుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా ఈ వదమైన మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అధికంగా మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు తిరిగి అందజేసే విదంగా కృషి చేసిన కానిస్టేబుల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్,రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి అభ్యర్థిని గెలిపించుకుందాం.. మన ఐక్యతను చాటుదాం

### తుడుం దెబ్బ నేతల పిలుపు

గుండాల, మార్చి 30, ప్రజాజ్యోతి
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఆదివాసి అభ్యర్థిని ఉమ్మడిగా ఎన్నికల బరిలో నిలిపి గెలిపించుకొని ఆదివాసుల ఐక్యతను వెలుగెత్తి చాటాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ రమణా లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలైన టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు బంజారా సామాజిక వర్గానికి పార్లమెంట్ టికెట్ ఇచ్చి ఆదివాసులకు ద్రోహం చేశారని ఆరోపించారు. మహబూబాబాద్



పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఆదివాసి ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి ఆదివాసి అభ్యర్థి నీ పోటీ చేయించి గెలిపించుకోవాల్సిన బాధ్యత యావత్ ఆదివాసులపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మన హక్కుల తో పాటు చట్టాల పరిరక్షణకు ఆదివాసి ప్రజా ప్రతినిధులు గెలిచినపుడే హక్కులు పరిరక్షించబడతాయన్నారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు అధికార కాంగ్రెస్ పార్టీకి ఆదివాసీలే బలం చేకూర్చాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పునరాలోచించి ఆదివాసులకు టికెట్ ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏజెన్సీ చట్టాలు పరిరక్షించుకోవాలని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ఆదివాసులకు ఉందన్నారు. ఆదివాసులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా ఏ జండా మోసిన అంతిమంగా పార్లమెంటు ఎన్నికల్లో ఆదివాసి అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంపిడి వెంకటేశ్వర్లు, పూణెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, పరస శ్రీనివాస్, తంగేళ్ల భద్రయ్య, వజ్రా ఎర్రయ్య, మోకాళ్ళ కన్నయ్య, దుగ్గరాశి వీరభద్రం, గోవింద నరసింహారావు, చింత వెంకటేశ్వర్లు, ఇమ్మిడి నాగేశ్వరరావు, పాల్వంచ వెంకటేశ్వర్లు, కుంజ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

### బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి రామారావు

తల్లాడ, మార్చి 30 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని గూడూరు గ్రామంలో ఎక్కిరాల వెంకటేశ్వర్లు అనే రైతు తన పొలంలో వరి సాగు చేశారు. ఈ వరి విత్తనాలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని సాయిరాం స్వీట్స్ హెచ్ఎంటి వరి విత్తనాలను వినాయక కంపెనీ



వారివి తీసుకొని వచ్చి గత జనవరిలో ఎదజల్లే పద్ధతిపై సాగు చేశారు. ఈ రైతు వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం తన పొలాన్ని సాగు చేస్తున్నాడు. ఇప్పటివరకు వేపుగానే పెరిగినటు వంటి వరి ప్రస్తుతం ఈనక దశ వచ్చిన తరువాత మూడు నాలుగు రకాలుగా ఈనుతుంది. 90శాంతం బెరుకులతో అనిచ్చిత పరిస్థితిలో ఆ వరి ఉన్నది ఒక మొక్క ఈయన అగ్రు వంచేదశలోఒక మొక్క పొట్ట దశలో ఉన్నది. ఇంకో మొక్క ఈయనకి దశలో ఈ విధమైనటువంటి ఎగుడుదిగుడు పద్ధతిలో వరి ఈనుతూ ఉన్నది. ఈ విధంగా ఉండటం వలన వరి అనుకున్నంత దిగుబడి రాదు. కనీసం ఎకరానికి పది బస్తాలైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఈ రైతు పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టడం జరిగినది పెట్టుబడి ఎకరానికి సుమారుగా 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడు. ఈ ఈ రైతుకు బ్రతుకుదురువే ఆ పొలం వరిసాగు. రైతు తీవ్రమైనటువంటి ఆందోళనకు గురవుతున్నాడు. రైతుకు ఈ విధంగా ఉంటే కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, ఎల్లంకి సుధాకర్, రైతులు ఎక్కిరాల వెంకటేశ్వర్లు, తొండపు తులసయ్య, దైతాభాస్కరరావు, కొమ్మినేని చంద్రావు, పువ్వాళ్ళ నరసింహారావు, కొమ్మినేని వెంకటయ్య, పువ్వాళ్ళ సూరయ్య, బండారు వెంకటేశ్వర్లు, ఎక్కిరాల రాజు, కేదాసు సుక్కన రావు నంద్యాల రామారావు, పాల్గొన్నారు.

# జె ఎన్ టియుహెచ్ ఉద్యమకారుడు రాజేష్ ఖన్నా కు డాక్టరేట్ ప్రదానం

కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి హైదరాబాద్ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్న భూత్కూరి రాజేష్ ఖన్నా కు పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇండస్ట్రియల్ డ్రైవ్స్ స్పెషలైజేషన్ లో చేసిన పరిశోధనలకు గాను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ని ప్రధానం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల పునరుత్పాదక ఇంధనాలపైన ఆధారపడుతున్న ఈ రోజుల్లో డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ సిస్టమ్స్ సోలార్, విండ్ మరియు హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ ద్వారా పవర్ ను జెనరేట్ చేయడం వాటన్నింటినీ సమర్థవంతమైన పవర్ ఎలక్ట్రానిక్స్ కన్వర్టర్లు, ఇన్వెర్టర్ల ద్వారా ఎలక్ట్రిక్ గ్రిడ్ కు అనుసంధానించడము. ఎలక్ట్రిక్ గ్రిడ్ ను వర్చువల్ ఎలక్ట్రిక్ మెషీన్ గా పరిగణించి , తద్వారా పవర్ అనేది గ్రిడ్ నుండి డీసీ లోడ్స్ కు ఎలా ప్రవహిస్తుందని తెలిపారు. డీసీ జనరేషన్ నుండి గ్రిడ్ కి ఎలా ప్రవహిస్తుందని ఆ పవర్ని వివిధ రకాల పద్ధతులు, టెక్నిక్స్ ద్వారా ఎలా సమర్థవంతంగా కంట్రోల్ చేయవచ్చో ఆధునిక పద్దుతులను సిమ్యులేషన్, ఎక్సపెరిమెంటేషన్ ద్వారా నిరూపించినేదుకుగాను ఈ డాక్టరేట్ డిగ్రిని ప్రధానం చేసినట్లు జెఎన్ టియు హెచ్ యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమయంలో తెలంగాణ అన్న పదమే నిషేదించబడిన రోజుల్లో ఒక ఉద్యమ నాయకుడిగా జెఎన్ టియు లో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి, అందరిని కలుపుకుని తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చాక కూడా తెలంగాణ విద్యార్థుల, ఆచార్యుల, మిగితా సిబ్బంది యొక్క ప్రయోజనాలే పరమావధిగా రాజీ లేని పోరాటం చేసిన రాజేష్ ఖన్నా, పక్క ఫ్యాకల్టీగా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మరో పక్క గేయ రచయితగా తెలంగాణ ఉద్యమానికి పాటలు రాస్తూ, ఎన్నో సామాజిక అంశాల మీద తనదైన శైలిలో తన పదునైన కలాన్ని ఎక్కుపెడుతూనే ఎప్పటి కప్పుడు యూనివర్సిటీ లోనూ, ఇటు బయట ఎవ్వరికీ ఎటువంటి సహకారం కావాల్సి వచ్చినా, ఆ క్రమంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టినా, నేనున్నానంటూ సమస్యల పరిష్కారానికై ముందుండి పోరాటం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన రాజేష్ ఖన్నా కు తన పరిశోధనలకు గాను జెఎన్ టియుహెచ్ ద్వారా డాక్టరేట్ లభించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు, ఇతరులకు రాకేష్ కన్నా ధన్యవాదాలు తెలిపారు. తన పరిశోధనల ద్వారా డాక్టరేట్ తీసుకోవడం సంతోషంగా ఉందని, ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా తన సూపర్ వైజర్ డా. పూనమ్ ఉపాధ్యాయకి, కీ.శే. డా.జె.అమర్ నాథ్ కు, కుటుంబ




సభ్యులకు, ఈఈఈ విభాగం టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి, విద్యార్థులకు, యూనివర్సిటీ అడ్మిన్స్ట్రేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ డాక్టరేట్ ద్వారా లభించిన జ్ఞానాన్ని విద్యార్థులకు మరింతగా గైడ్ చేయడానికి ఉపయోగిస్తానని, ఈఈఈ విభాగం బలోపేతానికి, కాలేజీ, యూనివర్సిటీ అభివృద్ధికి మరింత కష్టపడి పనిచేయడానికి వెచ్చిస్తానని తనని కలిసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పేరుకి ముందు డాక్టరేట్ వల్ల వచ్చే ప్రత్యేకమైన గుర్తింపును బయట సమాజంలో ఉన్న అనేకానేక సమస్యలకు టెక్నాలజీ ద్వారా పరిష్కారం చూపించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఇంతకు ముందు ఎలాగైతే మీడియా మిత్రుల వల్ల తనకు ఒక గొప్ప గుర్తింపు వచ్చిందో ఇక ముందు కూడా అలాంటి సహకారాన్ని ఇక ముందు కూడా ఆశిస్తున్నానని అందుకు వాళ్లందరికీ రుణపడి ఉంటానని చెప్పారు. ఫ్యాకల్టీగా, రచయితగా, విశ్లేషకుడిగా, వక్తగా, సాంకేతిక అంశాల్లో మంచి పట్టున్న, పలు రంగాల్లో ప్రతిభాశీలైన డా. రాజేష్ ఖన్నా కు ప్రస్తుత ప్రభుత్వం కూడా తగినంత గుర్తింపుని ఇస్తుందని భావిస్తున్నామని, జెఎన్టీయు నుండి ఉద్యమకారులకు తగినంత గుర్తింపు రాలేదని, ఆ లోటుని డా. రాజేష్ ఖన్నాకు మంచి అవకాశం ఇవ్వడం ద్వారా భర్తీ చేయవచ్చని, తద్వారా అయన సేవలను మరింతగా తెలంగాణ సమాజానికి ఉపయోగించుకునే అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అయితే ప్రసుత్తం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. రాధాకిషన్‌రావును వారం రోజులపాటు కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పోలీసులు సోమవారం పిటిషన్ వేయనున్నారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో లింకులున్న రాజకీయ నాయకులను త్వరలో విచారణకు పిలిచేందుకు.. నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.




# తెలంగాణ రాష్ట్ర కోసం ముందుండి పోరాడా

## పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

## మాజీమంత్రి ఈటెల రాజేందర్

కూకట్ పల్లి, మార్చి 30 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసపేటలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్, బిజెపి నేతలు కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ ప్రబారీ పాపయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్ కృష్ణగౌడ్, కంచి మహేందర్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లడిన బిడ్డను, ఆర్థిక మంత్రిగా నేను చిన్నతనంలో పడిన బాధ ఇప్పటి పిల్లలు అనుభవించవద్దని సన్నబియ్యం పథకం తెచ్చి, కరోనా సమయంలో మంత్రిగా మొట్టమొదటి కరోనా పేషంట్ ను స్వయంగా వెళ్లి కలిసిన మొదటి మంత్రిగా కష్టకాలంలో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని మోదీ 2 లక్షల 50 వేల ఇళ్లు అర్బన్ హౌసింగ్ కింద తెలంగాణకు మంజూరు చేస్తే కేసిఆర్ కట్టలేకపోయాడని, 1.75 లక్షల ఇళ్లు కట్టామని చెపుతున్నారని, కట్టినవి పేదలకు ఇవ్వకుండా దర్వాజాలు, కిటికీలు పీక్కు పోతున్నారని, కానీ మోదీ గదేశంలో 4 కోట్ల ఇళ్లు కట్టించారని తెలిపారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపారని తెలిపారు. 11 వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ను 5వ స్థానంలో ఉంచారని, మళ్ళీ అధికారం ఇస్తే మూడవ స్థానానికి తీసుకు వస్తారని అంటున్నారు. ఒకే దేశం ఒకే చట్టం అమలులోకి తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ, రామమందిరం నిర్మాణం చేసి మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడారని తెలిపారు. కేసిఆర్ ఎప్పుడూ మాట్లాడినా అన్నిటిలో 1 చెప్పారు. ఇప్పుడూ కాంగ్రెస్ చెపుతుందని



అప్పులో కూడా నంబర్ వన్ చేసి వెళ్లారని ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని మీరంతా రేవంత్ రెడ్డికి ఓట్లు వేశారని, కానీ రేవంత్ ఎన్నడూ మల్కాజ్గిరి కి వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కానీ ఇప్పుడు వచ్చి నాది అంటున్నాడని, నీదే అయితే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు గెలవలేక పోయారని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో ఉంటున్న నన్ను ఆదరిస్తే రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేస్తా పిల్లల ఉద్యోగాల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తానని ముందు తలెత్తుకొని మా ఎంపీ అని చెప్పుకొనేలాపనిచేస్తానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు.

## ఎండిన పంటల పరిశీలనకు కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి



నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు. ఆదివారం నుంచి ఆయన ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా పర్యటించనున్నారు. కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. కెసిఆర్ వెంట భారీగా వచ్చేందుకు వీలుగా కార్యకర్తలను తరలించనున్నారు. ఎక్కడిక్కడే కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. పర్యటలనో భాగంగా కెసిఆర్ నేరుగా రైతుల వద్దకు వెళ్లి, వారి బాధలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో ఆయన రైతులకు భరోసా, ధైర్యం కల్పించ నున్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కేసీఆర్ సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిన పొలాలను పరిశీలించ నున్నారు. 11:30కు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 వరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు.మధ్యాహ్నం 2 గంటలకు క్యాంపు ఆఫీసులోనే భోజనం చేస్తారు. 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి తిరిగి ఎర్రవెల్లికి బయల్దేరతారు. రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి రాత్రి 9 గంటలకు ఫాంహౌజ్ చేరుకుంటారు.

# గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలే

దించడానికి సహకరించిన కౌన్సిలర్లకి కృతజ్ఞతలు తెలిపారు. భార్య భర్తలు మాట్లాడుకునే విషయాలను గులాబీ పార్టీ నేతలు ఫోన్ టాపింగ్ చేయడం దారుణమన్నారు. త్వరలో తెలంగాణ లోబీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఫోన్ ట్యాపింగ్ విషయంలో జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని షబ్బీర్ అలీ అన్నారు.



## పిల్లలను చంపి ఆత్మహత్యచేసుకున్న వ్యాపారి

మొదటిపేజీ తరువాయి..

తిరుపతిరావు ఆన్ లైన్ వేదికగా మనీ సర్క్యులేషన్ స్కీమ్ ప్రారంభించాడు. రూ. 600 కట్టి స్కీమ్ లో చేరడంతో పాటు, మరో ఇద్దరిని చేర్పితే 10 శాతం కమిషన్ ఇస్తానని తిరుపతిరావు అందర్నీ నమ్మించాడు. మొదట రవి ఈ స్కీమ్ లో చేరాడు. ఆపై తనకు తెలిసిని చాలా మందిని ఈ స్కీమ్‌లో రవి చేర్పించాడు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందర్ని ఈ స్కీమ్ లో చేర్పించాడు. వారి వద్ద నుంచి రవి సేకరించిన నగదు రూ.12 లక్షలను తిరుపతిరావుకు ట్రాన్స్ ఫర్ చేశాడు. మొదట్లో ఆఫర్ డబ్బులు ఇచ్చిన తిరుపతిరావు, ఆపై భారీగా వసూళు రావడంతో రవికి కమిషన్ డబ్బులు ఇవ్వడం నిలిపివేశాడు.

తన వద్ద ఉన్న కొంత నగదుతో కొంతకాలం పాటు రవి.. తాను చేర్పించిన వారికి కమిషన్ నగదుగా ఇచ్చాడు. కానీ అసలు మొత్తం తిరిగి చెల్లించకపోవడంతో అంతా రవిని ప్రశ్నించారు. స్కీమ్ ద్వారా డబ్బులు వసూళు చేస్తున్నారంటూ కొందరు జర్నలిస్టులు రవిని వేధించారు. తమకు రూ.25 లక్షల మొత్తం ఇవ్వాలని సైతం బెదరించినట్లు రవి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో వేధింపులు భరించలేక రవి తన కుమారులను హాస్టల్ నుంచి ఇంటికి వచ్చి చంపేశాడు. ఆపై తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి మృతి కేసులో పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి..

కూడిన వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రుల్లో పనిచేసేలా కొత్త హెల్త్ కార్డుల విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అక్రెడిటేషన్ కార్డు మీద జర్నలిస్టులను సచివాలయంలోకి అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీలో అన్ని పత్రికల సంపాదకులతో పాటు జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని జర్నలిస్టు యూనియన్లకు మీడియా అకాడమీ సభ్యత్వం కల్పించాలని వారు సీఎం ను కోరారు. మహిళా జర్నలిస్టుల, చిన్న, మధ్య తరహా పత్రికల సమస్యలను పరిష్కారించాలని అన్నారు. ఇందుకు స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల తర్వాత జర్నలిస్టుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# హస్తం పార్టీలోకి క్యూ..

మొదటిపేజీ తరువాయి..

గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు.. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందచ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.

కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో కాలేరు వెంకటేశ్ ఆదివారం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తన భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో కాలేరు వెంకటేష్ టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజులుగా కాలేరు వెంకటేష్ పార్ట కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందుబాటులో లేకపోవడంతో ఇవాల్టి కేటీఆర్ అంబర్ పేట పర్యటన వాయిదా వేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు దిగి కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది.

## మీ పాలనలో బిసిలకు ఒరగబెట్టిందేమిటీ

మొదటిపేజీ తరువాయి..



చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టామన్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయ న్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏమి న్యాయం చేశారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చాక కులగణన చేపట్టామని తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. 23 ఏళ్లలో బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ వాళ్ల దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్తు

మొదటిపేజీ తరువాయి..

ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థ వంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని ఈ విషయంలో అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుందన్నారు. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయిందన్నారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగిందని చెప్పారు. గత ఏడాది మార్చి 14వ తేదీన 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా



అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడిందని వివరించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సీఎం ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడినన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967